

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 5 | జూన్ | 2025 | పేజీలు : 20


# ప్రాణాలతో ఇసుక లారీల చెలగాటం



- సామాన్య ప్రజలు నడవడానికి దారేది
- మల్లారం క్వారీ నిర్వాకం ప్రజలకు ప్రాణ సంకటం
- కమీషన్ కే లోడింగ్... లారీల పోటాపోటీ
- లారీ లోడింగ్ కు కమీషన్లు .. లక్షల్లో దందా
- పర్యవేక్షణ లేమికి.. మామూళ్లే కారణమా...?
- ప్రజల ఆవేదన పట్టని పాలకులు అధికారులు

మల్హర్, జూన్ 04 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచర్ల నుంచి కొయ్యూరు, భూపాలపల్లి,కాటారం వెళ్లాలంటే మండల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పడరాని పాట్లు పడుతున్నామని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని మల్లారం ఇసుక క్వారీ నిర్వాహకం ప్రజలకు ప్రాణ సంకటంగా మారింది. ఇసుక క్వారీ యజమానులు చేస్తున్న దృష్ట నిర్వాకం వల్ల సామాన్య ప్రజలు తల్లడిల్లుతున్నారు. క్వారీ యజమానులు ఒక్కోలారీ సిరియల్ పద్ధతిలో లోడింగ్ చేసేందుకు రూ 1000 రూపాయలు మిగతా 3లో..



## వేదాభ్యాసకులకు ఉపయోగపడేలా

# వేద పాఠశాల నిర్మాణం

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 04, మేజర్ న్యూస్ సూర్య: వేదాభ్యాసకులకు ఉపయోగపడేలా వేద పాఠశాలను రూ. 1.3 కోట్ల వ్యయంతో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు.బుధవారం భద్రకాళి దేవస్థానం సమీపంలో రూ. 1.3 కోట్ల వ్యయంతో శ్రీ భద్రకాళి సాంగ వేద ఆగమ సంస్కృత విద్యాలయ భవన నిర్మాణ పనులను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్యలతో కలిసి మిగతా 2లో..

- భద్రకాళి ఆలయ సమీపంలో 1.3 కోట్ల వ్యయంతో వేద పాఠశాల నిర్మాణం
- భద్రకాళి మాడవీధుల నిర్మాణ పనులకు సుమారు 30 కోట్లు మంజూరు చేశాం
- ఆలయాల పునరుద్ధరణ తో టూరిజం స్పాట్ గా అభివృద్ధి అవుతుంది
- దేవాదాయ శాఖ భూములు ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా భూములు తిరిగి ఇవ్వాలి
- దేవాదాయ, పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ

## ములుగు మున్సిపాలిటీలో

# 20వార్డులు

ములుగు, బండారుపల్లి, జీవంతరావుపల్లి కలిపి విభజన



2 లో

## రెవెన్యూ సదస్సులు సరే..

# సాధారణ సేవల సంగతేంటి..!

- రెండవ రోజు కొనసాగుతున్న సదస్సులు
- సాధారణ సేవలు సాయంత్రం నాలుగు గంటల నుంచి 6 గంటల వరకు

6 లో



సూర్య



## వేదాభ్యాసకులకు ఉపయోగపడేలా

# వేద పాఠశాల నిర్మాణం





మొదటి పేజీ తరువాయి..

రాష్ట్ర మంత్రి కొండా సురేఖ శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేసి నిర్మాణ పనులను ప్రారంభిచారు. అదేవిధంగా భద్రకాళి ఆలయం ముందు రాజగోపుర నిర్మాణ పనుల శిలాఫలకాన్ని మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. భద్రకాళి దేవస్థాన ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, ఇతర వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య వేద పాఠశాల భవన నిర్మాణ పనులకు పూజా కార్యక్రమాల్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వేద పాఠశాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేసినట్లు పేర్కొన్నారు. వేదం అనేది లేకపోతే దేవాలయాల్లో పూజలు అనేటివి జరగవననే విషయం మనకు తెలుసునని, అందుకు వేదాలను పెంచి పోషించాల్సిన బాధ్యత దేవాదాయ శాఖకు ఉందని అన్నారు. ఆలయాలకు వేద పండితులను అందించేందుకు వేద పాఠశాల ఉపయోగ పడుతుందని తెలిపారు. ఏ ఊరిలో ఏ గుడి ఉందో వెబ్సైట్ ద్వారా తెలుసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా దాతలు గుడులకు దానం చేయడానికి అవకాశం కలుగు తుందన్నారు. దేవాదాయ శాఖకు అందించినప్పుడు అవసరాన్ని బట్టి ఆలయాల అభివృద్ధికి తీసుకోవడం జరుగుతుందన్నారు. కొందరు దాతలకు తమ సొంత ఊరు లోని ఆలయాలను అభివృద్ధి చేసేందుకు దాతలుగా ముందుకు వస్తారని, అలాంటి వారికి ఉపయోగపడే విధంగా వెబ్ సైట్ ను అందుబాటులోకి తీసుకురా నున్నట్లు తెలిపారు. గత కొన్నేళ్లుగా మూలకు పడి ఉన్న దేవాదాయ శాఖ దస్త్రాలను బయటకు తీస్తున్నట్లు పేర్కొన్నారు. కొన్నేళ్లుగా ఆగిపోయిన అర్చకుల పదోన్నతులను కల్పించినట్లు తెలిపారు. దేవాదాయ శాఖలో సిబ్బంది కొరత ఉందని, సిబ్బంది ఖాళీలను భర్తీ చేయాల్సిన బాధ్యత తమ




శాఖకు ఉందన్నారు. త్వరలోనే సిబ్బంది కొరతను తగ్గిస్తామన్నారు . ఎన్నడూ లేని విధంగా మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను బ్రహ్మాండంగా నిర్వహించామని పేర్కొన్నారు. గతేడాది బోనాల జాతరను కూడా వైభవంగా నిర్వహించామని తెలిపారు. ఈసారి కూడా బోనాల జాతరను విజయవం తంగా నిర్వహించేందుకు ఆరో తేదీన సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సరస్వతి పుష్కరాలను అద్భుతంగా నిర్వహించారని భక్తుల ద్వారా అభినందనలు అందాయని పేర్కొన్నారు. ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నట్లు తెలిపారు. దేవాదాయ శాఖ భూములు ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా భూములు తిరిగి ఇవ్వాలని లేకపోతే చట్ట ప్రకారం ముందుకెళ్తామన్నారు. చట్ట ప్రకారం దేవాదాయ భూములను వెనక్కి తీసుకుంటామన్నారు. కోట్లాది రూపాయల విలువైన దేవాదాయ శాఖ భూములను అక్రమంగా ఆక్రమించడం చట్ట విరుద్ధమన్నారు. వేద పాఠశాల నిర్మాణానికి అనువైన స్థలం గుర్తించి , నిర్మాణానికి నిధులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. వీలైనంత త్వరగా పేద పాఠశాల భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. భద్రకాళి మాఢ వీధుల నిర్మాణ పనులకు దాదాపు రూ.30 కోట్లను మంజూరు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా భద్రకాళి చెరువు కూడా పూడిక మట్టితో నిండి ఉందని ,తద్వారా నీటి నిల్వ సామర్థ్యం తక్కువైన సందర్భంలో పూడికతీత అనేది సాహసోపేతమైన నిర్ణయమని అన్నారు. భద్రకాళి చెరువులోని నీటిని ఖాళీ చేయించి పూడిక మట్టిని బయటకు తీయించి నీటి నిల్వ సామర్థ్యం పెంచేందుకు ప్రభుత్వం పూడికతీత కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. చెరువు పూడికతీత పనులు విజయవంతంగా సాగుతున్నాయన్నారు. రాబోయే రోజుల్లో వర్షాలు పడ్డప్పుడు గతంలో ఉన్న నీటి నిల్వ సామర్థ్యం కంటే రెట్టింపు నీటి నిల్వ సామర్థ్యం ఉండబోతుందన్నారు. రాబోయే రోజుల్లో వరంగల్ లోని అన్ని ఆలయాలను ప్రత్యేక దృష్టితో చూస్తామని, ఆర్కియాలజీ పరిధిలో ఉన్న ఆలయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఫోర్ట్, వరంగల్ లో వెతికితే 14 ఆలయాలు బయటకు వచ్చాయని తెలిపారు. ఆలయాలు చెక్కుచెదరకుండా ఉన్నాయని, ఆలయాల్లోపల విగ్రహాలు లేవని పేర్కొన్నారు. సమస్య ఎక్కడ వస్తుందంటే ఆర్కియాలజీ వాళ్లను అడిగినప్పుడు ఉన్నదున్నట్లు ఉంచి పూజలు చేసుకోవాలని, ఏ పని చేయడానికి వీలులేదని వారు చెబుతున్నారని అన్నారు. ఆర్కియాలజీ పర్మిషన్ కు రాయనున్నట్లు తెలిపారు. ఆలయాలకు సంబంధించి చరిత్ర ఉందని, ఆ చరిత్ర ప్రకారం ఆ దేవుళ్లను ప్రతిష్టించి కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఫోర్ట్ వరంగల్ కు చాలామంది సందర్శకులు వస్తుంటారని, ఆలయాల పునరుద్ధరణతో టూరిజం స్పాట్ గా డెవలప్ అవుతుందన్నారు. దీంతో రెవెన్యూ అభివృద్ధి చెందుతుందన్నారు. అన్ని దేవాలయాలను పరిశీలించాలని, సరైన మాస్టర్ ప్లాన్ ను రూపొందించాలని సలహాదారు గోవిందు హరి కి సూచించినట్లు తెలిపారు. వేద పాఠశాల లేక వేదభ్యాసకులు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తనకు తెలుసునని, భవన నిర్మాణం పూర్తయితే ఆ ఇబ్బందులు తీరుతాయన్నారు. వేద పండితులు దేవాదాయ శాఖకు ఎంతో అవసరమని, వేదాభ్యాసకులు వేద పఠనం విజయవంతంగా పూర్తి చేసుకోవాలన్నారు. వేదాభ్యాసకులు రానున్న రోజుల్లో మంచి వేద పండితులుగా పేరు తెచ్చుకోవాలన్నారు. భద్రకాళి దేవస్థానం అభివృద్ధికి భవిష్యత్తులోనూ కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి, అసిస్టెంట్ కమిషనర్ శేషు భారతి , కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి, ట్రస్టీ, ప్రముఖ వైద్యులు డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

---

# ములుగు మున్సిపాలిటీలో 20వార్డులు

### ములుగు, బండారుపల్లి, జీవంతరావుపల్లి కలిపి విభజన

ములుగురూరల్, జూన్ 4 ( మేజర్ న్యూస్ సూర్య) : ములుగును మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిన నేపథ్యంలో వార్డుల విభజన ప్రక్రియ పూర్తికావస్తోంది. తెలంగాణ మున్సిపల్ లా అమెండ్ మెంట్ ఆర్డినెన్స్ నెంబర్17/2025 ములుగు మున్సిపాలిటీలో 20వార్డులుగా విభజిస్తూ మున్సిపల్ కమిషనర్ జే.సంపత్ ఉత్తర్వులు వెలువరించారు. ములుగును మున్సిపాలిటీగా ఏర్పాటు చేయకముందు ములుగులో 16వార్డులు, బండారుపల్లిలో 10వార్డులు, జీవంతరావుపల్లిలో 6 వార్డులు ఉండేవి. ప్రస్తుతం మున్సిపాలిటీ ఏర్పాటు అయిన నేపథ్యంలో ములుగు జీపీలను కలుపుతూ 20వార్డులుగా ఏర్పాటు చేశారు. ములుగు జిల్లా కేంద్రంతోపాటు హామ్లెట్ గ్రామాలైన రంగారావుపల్లి, ప్రేమ్‌నగర్, మాధవరావుపల్లి, బండారుపల్లి, జీవంతరావుపల్లి, గణేష్‌లాల్ పల్లి లలోని వివిధ కాలనీలను వార్డులుగా విభజించారు. విభజించిన వార్డులకు సంబంధించి ఆయా వార్డుల్లోని ప్రజలకు అభ్యంతరాలు ఉంటే వారం రోజుల్లో తెలపాలని కమిషనర్ సూచించారు. ఈనెల 5 నుంచి 11వతేదీ లోపు సూచనలు, సలహాలు, అభ్యంతరాలు తెలపాలని, లేనట్లయితే ఇదే ఫైనల్ గా భావించబడుతుందన్నారు. ములుగు మున్సిపాలిటీలో వార్డుల వివరాలు ఈవిధంగా ఉన్నాయి. 20 వార్డుల్లో మొత్తం 13920మంది ఓటర్లు ఉన్నారు. మొదటి వార్డులో జీవంతరావుపల్లి, గణేష్ లాల్ పల్లి, 2వ వార్డులో పాల్సాబ్‌పల్లి, గడిగడ్డ, 3వ వార్డు బెస్తవాడ, వడ్డెరవాడ, సుభాష్ నగర్, సఫాయివాడ, 4వ వార్డు లక్ష్మీనగర్, గాంధీ పార్క్ ఏరియా, బస్టాండ్, డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రాంతాలు, 5వ వార్డు బృందావన్ కాలనీలోని కొంత భాగం, ఎస్సీ కాలనీ, 6వ వార్డులో కాపు వాడ, 7వ వార్డులో మాధవరావుపల్లి, వీవర్స్ కాలనీ, దుర్గా కాలనీ, 8వ వార్డు ప్రేం నగర్, ప్రగతి కాలనీ, ఏరియా ఆస్పత్రి వెనక భాగం, ఆదర్శ కాలనీ, 9వ వార్డు కృష్ణా కాలనీ, బీసీ కాలనీ, సాధన స్కూల్, బండారుపల్లి మెయిన్ రోడ్డు ఏరియా, 10వ వార్డు బండారుపల్లిలోని హనుమాన్ గుడి, పోచమ్మ గుడి, మసీదు, మెయిన్ రోడ్డు, 11వ వార్డు బీరన్న టెంపుల్, సర్దార్ వల్లభాయ్ పటేల్ కాలనీ, మదర్ థెరిసా కాలనీ, అటల్ బిహారీ వాజ్ పేయి కాలనీ, 12వార్డులో మహాత్మా గాంధీ కాలనీ, మెయిన్ రోడ్డు ఏరియా, వివేకానంద, జవహరల్ లాల్ నెహ్రూ కాలనీలు, 13వ వార్డులో జగ్జీవన్ రాం, సుభాష్ చంద్ర బోస్, భగత్ సింగ్‌కాలనీలు, బండారుపల్లి మెయిన్ రోడ్డు14వ వార్డు ములుగులోని ఎంపీడీవో ఆఫీస్ ఏరియా, హనుమాన్ బస్తీ, చాకలి వాడ,



ఫారెస్ట్, కలెక్టరేట్ ఆఫీస్ ఏరియా, 15వ వార్డు రంగారావుపల్లి, పోలీస్ స్టేషన్, కోర్టు ప్రాంతాలు, 16వ వార్డు నాయకపోడ్ కాలనీ, పైడిమల్లయ్య స్ట్రీట్, ఏపీజీవీబీ బ్యాంక్ ఏరియా, 17వ వార్డు శివాలయం వెనుక వైపు, ఎక్సైజ్ కార్యాలయం ఏరియా, 18వ ఫకీర్ వాడ, గొల్లవాడ, మార్కెట్ ఏరియా, 19 వీవర్స్ కాలనీ, పెద్దతల్లి టెంపుల్ ఏరియా, 20వ వార్డు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఏరియా, నాయకపు వాడలో కొంత భాగం, మున్సిపల్ ఆఫీస్ ఏరియాలు ఉన్నాయి.



## భూభారతి పై అవగాహన సదస్సు

నుగురు వెంకటాపురం జూన్ 4 (మేజర్ న్యూస్): వెంకటాపురం మండలం పరిధిలో మరికల గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో భాగంగా బెస్తగుడెం (వాడగూడెం) మరికాల గ్రామ పంచాయి తీలలో సదస్సులు నిర్వహించనైనది. వాడగూడెం (బెస్తగు డెం)లో సదస్సులో 144 దరఖా స్తులు , మరికాల సదస్సులో 155 దరఖా స్తులు వచ్చాయి. ఈకార్య క్రమానికి తహశీల్దార్ ఎం. వేణుగోపాల్ జూ నియర్ అసిస్టెంట్ లు మరికాల లో సదస్సు నిర్వహించారు. మరియు డిటి మహేందర్ ఆధ్వర్యం లో వాడగూడెం(బెస్తగుడెం) లో సదస్సులు నిర్వహిం చారు. ఇందులో ఏ ఆర్ ఐ విష్ణు తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సర్దుబాటు సరికాదు

### డిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ - టి.సూరయ్య



గీసుగొండ జూన్ 04 మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చే యాలన్న ఉత్తర్వులు వెనక్కు తీసు కోవాలని డిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ టి.సూరయ్య, డిటిఎఫ్ మండల అధ్యక్షులు ఎన్.సత్యనారాయణ ,ప్రధాన కార్యదర్శి రవీందర్ ఒక ప్రకటనలో కోరారు.ఓ వైపు పాఠశాలలు పునః ప్రారంభం కాలేదు.. విద్యార్థుల ప్రవేశాలపై స్పష్టత రాలేదు.. మరోవైపు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఈనెల 13వ తేదీ లోపు ఉపాధ్యాయుల సర్దుబాటు ఏ ప్రాతిపదికన చేస్తారని వారు ప్రశ్నిస్తున్నారు.విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులపై ఉపాధ్యాయ సంఘాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్న సమయంలో సర్దుబాటు చేస్తే విద్యార్థుల తల్లిదండ్రుల్లో నమ్మకం కోల్పోతామని చెబుతున్నారు.తక్షణమే ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి




### ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి వివి నిర్మలా గీతాంబా

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 4 (మేజర్ న్యూస్): పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ములుగు జిల్లా ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి వి బి నిర్మలా గీతాంబా అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, ములుగు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యర్యంలో బుధవారం జిల్లా కోర్టు ఆవరణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా ములుగు జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక్క మొక్కనైనా నాటి ప్రపంచ పర్యావారణాన్ని రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రంగోజు బిక్షపతి, పిపి సత్యనారాయణ, ఎజిపి బాలుగు చంద్రయ్య, న్యాయవాది రంగోజు సూర్యం, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, డిస్ట్రిక్ట్

# కేంద్ర సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష

### రెండు రోజుల పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రిత్వ శాఖ ఐ అండ్ బి జాయింట్ సెక్రెటరీ ప్రీతుల్ కుమార్

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 4 (మేజర్ న్యూస్): జిల్లాలో అమలుతున్న కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను పరిశీలించేందుకు కేంద్ర అధికారులు బుధవారం జిల్లాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టరేట్ కు వెచ్చేసిన కేంద్ర మంత్రిత్వ శాఖ, ఐ అండ్ బి, జాయింట్ సెక్రటరీ ప్రీథుల్ కుమార్ కి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మర్యాదపూర్వకంగా పూల మొక్కను అందించి సాదర స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో జాయింట్ సెక్రటరీతో కలసి జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో





కేంద్ర సంక్షేమ పథకాలు ప్రధానమంత్రి కృషి సించాయి యోజన (పీఎంకేఎస్ వై), జల్ జీవన్ మిషన్ (జే.జే.ఎం.) స్కీమ్ గ్రౌండ్ ఇన్స్పెక్షన్ లో భాగంగా జాయింట్ సెక్రటరీ రెండు రోజుల పర్యటనకు వచ్చారని తెలిపారు. జిల్లాలో నీటిపారుదల పాలెం వాగు ప్రాజెక్ట్, ఆర్డబ్ల్యూఎస్ విభాగం జిల్లా ఐఇసి కన్సల్టెంట్ ఐ హెచ్ హెచ్ ఎల్ లు, కమ్యూనిటీ మరుగుదొడ్లు, విభజన షెడ్లు, స్వచ్ భారత్ పథకం, ఆయిల్ ఫామ్, మిరప ప్రాసెసింగ్ యూనిట్లు జిల్లాలో అమలు అవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి కలెక్టర్ జాయింట్ సెక్రటరీకి వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్ డబ్లుఎస్ ఎస్ఈ మల్లేశం, వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, ఉద్యాన వన శాఖ అధికారి సంజీవ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలతో ఇసుక లారీల చెలగాటం

మొదటి పేజీ తరువాయి..

వసూలు చేస్తుండగా సీరియల్ తరహాలో కాకుండా వక్రమార్గం గుండా లోడింగ్ చేసేందుకు రూ 2500 రూపాయలు వసూలు చేస్తున్నారు. దీంతో లారీ డ్రైవర్లు సీరియల్ లో ఉంటే రోజుల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఉండడంతో 2500 సమర్పించి రోడ్డు మార్గాన మరో క్యూలైన్లో వెళ్లడం వల్ల రోడ్డుకు ఇరువైపులా లారీలు నిలిచి సామాన్య ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో వెళ్లాలంటే గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. కాగ



బుధవారం మల్లారం ఇప్పల క్రాస్ నుంచి క్వారీ వరకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు క్వారీ నిర్వాహకుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారి క్వారీ యజమానుల జాగీరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రయాణికులు ఇంత ఇబ్బందులు పడుతున్న అధికారులకు, ప్రజాప్రతినిధులకు పట్టదా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. క్వారీ యజమానులు కమీషన్లు తీసుకుని లోడింగ్ చేయడం మూలంగా రహదారిపై ప్రజలు ప్రయాణం చేసేందుకు దారేది అంటూ అసహనం వ్యక్తం చేశారు.

### లారీ లోడింగ్ లక్షల్లో దందా మామూళ్లే పర్యవేక్షణ లేమికి కారణమా..?

మల్లారం క్వారీ యజమానులు రోజుకు సుమారు 200కు పైగా లారీలను లోడింగ్ చేస్తూ అక్రమ మార్గంలో సుమారు 2 లక్షల రూపాయలకు పైగా వసూలు చేస్తు అక్రమంగా దోచుకుంటున్నట్లు బహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోకుం డా ఇటు వైపు కన్నెత్తి చూడటం లేదు. దీంతో క్వారీ యజమానులు వసూలు చేస్తున్న లోడింగ్ వసూళ్లలో అధికారులకు సైతం మామూళ్లు ముట్టడం



మూలంగానే పర్యవేక్షణ చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మల్లారం క్వారీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని సామాన్య ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### రోడ్డు క్వారీ యజమానుల జాగీరా... పోచయ్య.. వల్లెంకుంట

సామాన్య ప్రజలం రోడ్డు వెంట వెళ్లాలంటే అష్టకష్టాలు పడుతున్నాం. అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్ కు వెళ్లాలంటే రోడ్డు మార్గాన వెళ్లలేని పరిస్థితి దాపురించింది. ఒ వైపు ఇసుక లారీల చక్రాల కింద పడి నలిగి ఎందరో చనిపోతున్న ఘటనలు చూస్తున్నాం. అదే కాకుండా సామాన్య ప్రజలు మెరుగైన వైద్యం కోసం వెళ్లాలంటే ఈ రోడ్డు మార్గాన ఆలస్యం జరిగి ప్రాణాలు కోల్పోవడమేనా ఈ రోడ్డు క్వారీ యజమానుల జాగీరా.





## భూ సమస్యలు పరిష్కరించేందుకే

# భూ భారతి చట్టం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



రఘునాథ్ పల్లి, జూన్04, మేజర్ న్యూస్ సూర్య: అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం కలెక్టర్ రఘునాధపల్లి మండలం ఇబ్రహీంపురం గ్రామాన్ని సందర్శించి భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహణ తీరును పరిశీలించారు. వారసత్వం, సాదా బైనామా దరఖాస్తులు ఎక్కువ వచ్చినట్లు తహసీల్దార్ కలెక్టర్ కు తెలిపారు. తహసీల్దార్ మోసిన్ ను దరఖాస్తుల స్వీకరణపై కలెక్టర్ వివరణ కోరగా 59 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ కు వివరించారు. సదస్సు యొక్క విశిష్టత గ్రామంలో ప్రతి ఒక్కరికి తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా మోర్తాల మహేందర్ పిర్యాదు మేరకు అతని తల్లి రాధమ్మ ను రప్పించి కుటుంబ వివాదం త్వరగా పరిష్కరించు కోగలిగితే భూ సమస్య కూడా త్వరగా పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. సాధ్యమైనంత వరకు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. రికార్డులను పరిశీలించారు.హెల్ప్ డెస్క్ ను సందర్శించి దరఖాస్తు లను వేగవంతం చేయాలన్నారు.కలెక్టర్ వెంట తహసీల్దార్ మోసిన్, రెవెన్యూ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి బలోపేతానికి కృషి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### శాశ్వత ప్రాతిపదికన మౌళిక సదుపాయాల కల్పనకు వెంటనే నివేదిక సమర్పించాలని

### అధికారులకు ఆదేశించిన కలెక్టర్



వరంగల్, జూన్ 04, మేజర్ న్యూస్ సూర్య: రోగులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు పిఎంఎస్ఎస్ వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో శాశ్వత ప్రాతిపదికన అవసరమగు మౌళిక సదుపాయాల కల్పనకు వెంటనే నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం కేఎంసీలోని పి ఎం ఎస్ ఎస్ వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి హాజరు రిజిస్టర్ పరిశీలించి, ఆలస్యంగా విధులకు హాజరైన ఇద్దరు డాక్టర్లు, హెడ్ నర్స్ నుండి సంజాయిషీ కోరాలని పర్యవేక్షకులను ఆదేశించారు. ఆసుపత్రి మొత్తం డాక్టర్లు, అధికారులతో కలియ తిరిగి ఆసుపత్రికి కావలసిన అవసరాల గురించి ఆరా తీశారు. అందుతున్న వైద్య సేవల గురించి రోగులను నేరుగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో శానిటేషన్, సివిల్, ఎలక్ట్రికల్, వాటర్, ఎక్విప్మెంట్, తదితర సమస్యలను అధిగమించుటకు, వివిధ విభాగాల ప్రభుత్వ ఇంజనీరింగ్ అధికారులతో నియమించిన బృందం, పీఎంఎస్ఎస్ వై ఆసుపత్రిలో శాశ్వత ప్రాతిపదికన అవసరమగు సదుపాయాల కల్పనతో పాటు ఎంజీఎం ఆసుపత్రిలో అత్యవసరంగా కావలసిన అవసరాలపై క్షేత్రస్థాయిలో కూలంకషంగా పరిశీలించి జూన్ 6వ తేదీ నాటికి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఫార్మసీలో ఈ ఔషధీ ప్రకారం మందుల నిల్వలను పరిశీలించారు. ఆసుపత్రిలో హిటింగ్ వెంటిలేషన్ ఏర్ కండిషన్ సిస్టం మరమ్మత్తులతోపాటు ఆపరేషన్ థియేటర్లలో ఏయిర్ కండిషన్లు ఏర్పాటు చేయాలని, 5 అంతస్తులు గల ఆపరేషన్ థియేటర్ జూన్ 10వ తేదీ లోగా రోగులకు సేవలు అందించుటకు అందుబాటులోకి రావాలని ఆదేశించారు. డయాలసిస్ కేంద్రంలో అదనంగా పెంచిన ఏడు పడకలు, బ్లడ్ ప్యూరిఫైయింగ్ థియేటర్, రోగులు వారి అటెండెన్స్ ల కొరకు షెడ్, ఇందిరా మహిళా క్యాంటీన్ ను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, డాక్టర్ మురళి, జడ్పీ సీఈఓ రామిరెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత,ఎన్పిడిసి ఎల్ ఎస్ఈ గోపాల్ రెడ్డి టీజీ ఈడబ్ల్యూఐడిసి, టీజీఎంఐడిసి, ఇరిగేషన్ శాఖల ఈ ఈ లు ప్రసాద్ రవీందర్ సునీత, సంబంధిత శాఖల అధికారులు డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

### ప్రభుత్వం గుర్తించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలి

### కల్తీ, నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్యప్రతినిధి జూన్ 4 (మేజర్ న్యూస్): ప్రభుత్వం గుర్తించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని, విత్తనాలు అధిక ధరలకు, కల్తీ, నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలోని సమస్త విత్తన ఎరువుల, పురుగు మందుల డీలర్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విత్తన డీలర్లు అందరూ ప్రభుత్వ ఆదేశానుసారము వ్యవసాయ శాఖ సూచనలు మేరకు విత్తన కొనుగోలు చేసిన ప్రతి రైతుకి బిల్ ఇవ్వవలసిందిగా అట్టి బిల్లు మీద లాట్ నెంబర్, ఎక్స్పైరీ డేట్ రైతు యొక్క పూర్తి వివరాలు రాయాలని దాని మీద తప్పకుండా విత్తన షాపు యజమాని, రైతు సంతకము తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. బిల్లును పంట కాలం పూర్తి అయ్యే వరకు కూడా భద్రపరుచుకోవాలని ప్రభుత్వ అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే అమ్మకాలు చేయాలని అదేవిధంగా వరి పంటకు సంబంధించి కేఎన్ఎం 1638, ఎంటుయు 1224 రకాలు అవుట్ టన్ను సరిగా రావడం లేదని, నూక శాతం ఎక్కువగా వస్తున్న వలన అట్టి రకాలను తక్కువ విస్తీర్ణంలో సాగు చేసే విధంగా చూడవలసిందిగా కోరనైనది. పోలీస్, వ్యవసాయ శాఖలతో టాస్క్ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఫోర్స్ బృందాలు ములుగు జిల్లాలోని ప్రతి విత్తన షాపులని విధిగా తనిఖీ చేయాలని ఆకస్మిక దాడులు నిర్వహించాలని ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు వారి దృష్టికి వచ్చినచో కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు గాని, చట్ట ఉల్లంఘన చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, ఎన్ రవీందర్ డిఎస్పీ, సహాయ వ్యవసాయ సంచాలకులు అవినాష్ వర్మ, ఏటూరునాగారం, టాస్క్ఫోర్స్ సిఐ రమేష్, సమస్త మండల వ్యవసాయ అధికారులు, ఫర్టిలైజర్ సీడ్, పెస్టిసైడ్ దుకాణ యజమానులు తదితరులు పాల్గొన్నారు



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -నివారణ చర్యలు, ముందస్తు ప్రణాళిక రూపొందించాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### -వైద్య ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 4,మేజర్ న్యూస్ (సూర్య): ప్రస్తుత వాతావరణం పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలోని ప్రజలకు, ప్రతి ఒక్కరికి ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం ప్రచారం నిర్వహించి, వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వెంకట్ రాములు, డాక్టర్ జగదీష్, డాక్టర్ వెంకట్, లతో కలిసి సీజనల్ వ్యాధులు, టీబి నివారణ తీసుకోవాల్సిన చర్యలపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులు దృష్ట్యా జిల్లాలోనీ ప్రజలకు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు సమావేశాలు నిర్వహించాలని, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్య, విషజ్వరాల పై పూర్తి అవగాహన తీసుకోవలసిన జాగ్రత్తలపై క్షేత్రస్థాయిలో గ్రామపంచాయతీలు, పట్టణస్థాయిలో మున్సిపల్ వార్డులలో విద్యాసంస్థలలో ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో ప్రచారం నిర్వహించాలని,అందుకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, విద్యాశాఖ, మెప్మా, స్వయం సహాయక బృందాలు, తదితర సాధనాల ద్వారా పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లాలో టిబి నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కాలేజీలు ప్రకటించిందని, జిల్లాలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, గ్రామాల వారీగా సర్వే నిర్వహించి, ప్రస్తుతం ఉన్న నివేదికల ప్రకారం ప్రత్యేక మెడికల్ క్యాంపులో ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని హాస్పిటల్లో అన్ని వసతులు కల్పించాలని, ముందస్తు ప్రణాళిక రూపొందించాలని, వైద్య సేవలలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి చెరువు మత్తడి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 04, మేజర్ న్యూస్ సూర్య: భద్రకాళీ చెరువు మత్తడి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం హనుమకొండ కాపువాడ సమీపంలోని భద్రకాళి చెరువు మత్తడి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భద్రకాళి చెరువు అవుట్ ఫ్లో స్ట్రక్చర్ నిర్మాణ పనుల పురోగతి గురించి సాగునీటి పారుదల శాఖ డిఈ మధుసూదన్ రెడ్డి, ఏఈ వేణుగోపాల్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు అవుట్ ఫ్లో స్ట్రక్చర్ నిర్మాణ పనుల్లో మిగతా పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో హనుమకొండ నాయబ్ తహసిల్దార్ రంజిత్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.









# రేషన్ షాప్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



ఏనుమాముల , జూన్ 04, మేజర్ న్యూస్ సూర్య:రేషన్ షాపుల ద్వారా సకాలంలో వినియోగదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేయాలని ఎప్పటికప్పుడు సంబంధిత రికార్డులను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం వరంగల్ మండలంలోని ఏనుమాముల భూభారతి గ్రామసభలో పాల్గొని తిరిగి వెళుతున్న క్రమంలో వరంగల్ మండలంలోని బాలాజీ నగర్ లో చౌక ధరల దుకాణం వద్ద ఎక్కువ మంది గుమ్మిగూడి ఉనట్లు గమనించిన కలెక్టర్ వెంటనే తన వాహనాన్ని ఆపి బాలాజీనగర్ రేషన్ షాప్ ను తనిఖీ చేశారు. ఎండాకాలం దృష్ట్యా వినియోగ దారులకు ఇబ్బందులు కలుగకుండా వారి సౌకర్యార్థం ప్రతిరోజు 15 చొప్పున టోకెన్లు ముందుగానే అందజేసి క్రమ పద్ధతిలో బియ్యం పంపిణీ చేయాలని డీలర్ ను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 3 నెలల బియ్యం ఒకేసారి అందిస్తున్న నేపథ్యంలో బయోమెట్రిక్ ద్వారానే రేషన్ పంపిణీ జరగాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినియోగదారులతో నేరుగా మాట్లాడుతూ రేషన్ సక్రమంగా అందుతున్నదా అని అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించారు. పేదవారికి కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని, పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తప్పవని రేషన్ డీలర్ ను హెచ్చరించారు. షాప్ కు సంబంధించిన స్టాక్ వివరాలు బోర్డులు, ఫ్లెక్సీల ద్వారా ప్రజలకు కనిపించే విధంగా ప్రదర్శించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

# బీజేపీ గీసుగొండ మండల ప్రధాన కార్యదర్శులుగా కొంగర రవి,సల్ల రాజు



గీసుగొండ జూన్ 04 మేజర్ న్యూస్ (సూర్య)భారతీయ జనతా పార్టీ గీసుగొండ మండల ప్రధాన కార్యదర్శులుగా కొంగర రవి కుమార్,సల్ల రాజు నియమితులయ్యారు.ఈ సందర్భంగా బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు,మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రవి,రాజుకు ఎంపీ ఈటల,బీజేపీ రాష్ట్ర నాయకులు కాళి ప్రసాద్ రావు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కొంగర రవి,సల్ల రాజు మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేసి,వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కొరకు సమన్వయంతో కష్టపడి పనిచేస్తామని తెలిపారు. నూతన కార్యవర్గంలో తమకు ప్రధాన కార్యదర్శులుగా అవకాశం కల్పించిన కాళీ ప్రసాద్ రావు కు రవి,రాజు కృతజ్ఞతలు తెలిపారు.



## శ్వేతార్క లో అయ్యప్ప స్వామికి విశేష పూజలు

వరంగల్ లీగల్: జూన్ 4: మేజర్ న్యూస్ (సూర్య): కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దివ్య క్షేత్రంలో ఉత్తర నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో కొలువై ఉన్న హరిహర సుత శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో దేవాలయ ఇంచార్జ్ చొక్కారపు శ్రీనివాస్, గోళనకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం విశేష పూజలు నిర్వహించారు. తొలుత అయ్యప్ప స్వామికి అభిషేక క్రతువు నిర్వహించిన అనంతరం తాంత్రిక రీతిలో పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తీర్థ ప్రసాద వితరణ అనంతరం భక్తులకు అన్నపూర్ణ భవన్ లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్త వెంకట సాయి తేజ ,తుమ్మ శ్రీనివాస్, దేవులపల్లి సదానందం, నాగమణి, దేవాలయ సిబ్బంది లక్క రవి ,దుర్గం సుదీర్, మణి ,పద్మ, అనంతకృష్ణ, హరికృష్ణ స్వామి, ధ్రువంతకృష్ణ శర్మ, కైవల్య, శతాక్షి కృష్ణ, వనమాల, నాగలక్ష్మి, వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి సదస్సులు సద్వినియోగం చేసుకోండి



## అడిషనల్ కలెక్టర్(రెవిన్యూ)వీర బ్రహ్మ చారి

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జూన్ 4: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) వీర బ్రహ్మ చారి అన్నారు.బయ్యారం మండలంలో గౌరారంలో బుధవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సును అడిషనల్ కలెక్టర్ వీర బ్రహ్మ చారి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు రైతులతో మాట్లాడారు.రైతులు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా రైతులకు సూచించారు.అనంతరం రైతుల నుండి వినతులు స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్ సిహెచ్. నాగరాజు తెలిపారు. అదేవిదంగా కొమ్మవరం-22,గౌరారం- 2,దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్,ఆర్ఐ, జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, పంచాయతీ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సులు సరే.. సాధారణ సేవల సంగతేంటి..!

**రెండవ రోజు కొనసాగుతున్న సదస్సులు**

**సాధారణ సేవలు. సాయంత్రం**

**నాలుగు గంటల నుంచి 6 గంటల వరకు**





చెన్నారావుపేట, జూన్ 4 , మేజర్ న్యూస్ సూర్య: రెవెన్యూ సేవలను సరళతరం చేయడం, ఏండ్ల తరబడిగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు గాను ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నారు. అంతేగాక రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం – 2005 నో పకడ్బందీగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల మూడు నుండి 20వ తేదీ వరకు మండల వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నారు. రెవెన్యూ సదస్సులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించాల్సి ఉంటుంది ప్రతిరోజు సాయంత్రం ఆర్డిఓ కార్యాలయంలో ఆరోజు వచ్చిన దరఖాస్తులపై చర్చించనున్నారు. దరఖాస్తుల డేటా కోసం ప్రత్యేకంగా డేటా ఎంట్రీ ఆపరేటర్ ను ఏర్పాటు చేసి ఆన్లైన్ చేయనున్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు గాను ప్రతి మండలంలో రెండు బృందాలుగా ఏర్పడి ఒక బృందానికి తాసిల్దార్, మరో బృందానికి డిప్యూటీ తహసిల్దార్ నాయకత్వం వహించాలని బృందంలో ఆర్ ఐ, సర్వేయర్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో మూడో తేదీ నుండి 16 వ తేదీ వరకు అధికారులు బిజీబిజీగా ఉంటున్నారు.

**సాధన సేవలకు ఆటంకం..**

భూపతి సమస్యల పరిష్కారం కోసం గ్రామాల్లో మూడో తేదీ నుంచి 16వ తేదీ వరకు ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రతి మండలంలో. రెండు బృందాలుగా రెవెన్యూ అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. దీంతో సాధారణంగా జరిగే రిజిస్ట్రేషన్లు, ఆదాయ, కుల, జనన, మరణ సేవలు పొందాలంటే 13 రోజులు నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో రెవెన్యూ సదస్సులను ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించడం మధ్యన సమయంలో సాధారణ రెవెన్యూ సేవలు అధికారులకు అందుబాటులో ఉండేవారు. 13 రోజులపాటు పూర్తి స్థాయిలో కీలక అధికారులు ఒక బృందానికి తాసిల్దార్, మరో బృందానికి డిప్యూటీ తాసిల్దార్ నాయకత్వం వహించనున్నారు. బృందంలో ఆర్ ఐ, సర్వేయర్, సీనియర్ జూనియర్ అసిస్టెంట్ , డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారి చేయడంతో, కార్యాలయంలో నాలుగో తరగతి ఉద్యోగులు తప్ప ఎవరు ఉండే పరిస్థితి కనిపించడం లేదు, 12వ తేదీ నుంచి ప్రారంభం కారున్న పాఠశాలలు, కళాశాల అడ్మిషన్ల కోసం ముందస్తుగా ధ్రువీకరణ పత్రాలు, రెవెన్యూ కార్యాలయం నుంచి పొందాల్సి ఉంటుంది , కార్యాల సమయంలో అధికారులందరూ రెవెన్యూ సదస్సులో ఉండటం వల్ల సాధన సేవలకు ఇబ్బందులు కలుగుతాయి అని ప్రజలు వాపోతున్నారు.

**సాధన సేవలు, సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటలకు**

3 తేదీ నుంచి 16 వ వరకు జరగనున్న భూభారతి రెవెన్యూ సదస్సుకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అధికారులు పాల్గొంటున్నారు తరుణంలో సాధన సేవలకు ఆటకం లేకుండా సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు అధికారులు తాసిల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. రిజిస్ట్రేషన్ ఇతర సేవలు ఇబ్బంది లేకుండా అధికారులు పనిచేయాల్సి ఉంటుంది.

# ఎడ్యుకేషన్, హెల్త్, న్యూట్రిషన్ లపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి

**బడిబాట కార్యక్రమం నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి**

**విద్యా సంస్థలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ప్రజలకు తెలియపరచాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 4,మేజర్ న్యూస్ (సూర్య): ఎడ్యుకేష న్ హెల్త్, న్యూట్రిషన్, లపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, బడిబాట కార్యక్రమం నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలనీ,విద్యా సంస్థలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ప్రజలకు తెలియపరచాలనీ ,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా విద్యాశాఖ,మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి జిల్లాలో ప్రారంభం కాబోయే బడిబాట కార్యక్రమం, ఎడ్యుకేషన్, హెల్త్, న్యూట్రిషన్, తదితర అంశాలపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విద్య ఆరోగ్యం న్యూట్రిషన్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అన్ని ప్రభుత్వ వసతి గృహాలు పాఠశాలలు విద్యాసంస్థలలో అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వాటి యొక్క ప్రాముఖ్యత క్షేత్రస్థాయిలో మండల ప్రత్యేక అధికారులు, యుద్ధ ప్రాతిపదికన ఈ అంశాలపై శ్రద్ధ పెట్టి ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న ఫలాలను అందించాలని సూచించారు.ఈనెల లో ప్రభుత్వ పాఠశాలలో పునర్ ప్రారంభం నేపథ్యంలో ఆరవ తేదీ నుండి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా మండల స్థాయి గ్రామస్థాయిలో జరుగుతుందని అందుకు సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న నూతన సాంకేతిక టెక్నాలజీ విద్య క్రీడా సాంస్కృతిక తదితర అంశాలను అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటు చేసిందని తెలిపారు, ఈ విషయాన్ని తల్లిదండ్రులకు క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో ప్రచారం నిర్వహించాలని ప్రచారంతోపాటు బాధ్యతాయుతంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్న పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు, న్యూట్రీషియన్ ఫుడ్ ను అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు,జిల్లాలో ఎడ్యుకేషన్ హెల్త్ న్యూట్రిషన్ పై యుద్ధ ప్రాతిపదికన అధికారులు పనిచేయాలని సూచించారు.సబ్జెక్టుల వారీగా అత్యుత్తమ బోధనలు అందించడం జరుగుతుందని ఇప్పటికే ప్రిన్సిపల్ లకు సబ్జెక్టు టీచర్లకు క్షేత్రస్థాయిలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని అన్నారు.ప్రతి ఒక్కరూ స్వయం సహాయక బృందాలు,మెప్మా తదితర మహిళా సంఘాలు వారి యొక్క పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని కోరారు. ప్రభుత్వ సూచించిన ప్రకారం జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ బడుల్లో చేరే పిల్లల హాజరు శాతం పెంచాలని ఆయన కోరారు,అనంతరం ప్రత్యేక అధికారుల యొక్క సలహాలు సూచనలు తీసుకొని ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారులను ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, ప్రత్యేక అధికారులు భీమ్లా నాయక్, వెంకటేశ్వర్లు, విజయనిర్మల, హరిప్రసాద్, నరసింహస్వామి, కిరణ్ కుమార్, నరసింహమూర్తి, జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుకు ఆర్థిక సాయం అందించడం అభినందనీయం

**జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్**

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 4 (మేజర్ న్యూస్) : యూనియన్లకు అతీ తంగా ఇటీవల మృతి చెందిన నిరుపేద జర్నలిస్ట్ శంకర్ కుటుంబానికి ఆర్థిక సాయం సేకరించి ఇవ్వడం అభినందనీయమని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. ఇటీవల ములుగు జిల్లా కేంద్రంలో జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతి చెందిన తొగరి శంకర్ కుటుంబానికి తోటి జర్నలిస్టులు చేసిన 25 వేల రూపాయల సాయాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. తొగరి శంకర్ గుండెపోటుతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న వెంటనే వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలంటూ వివిధ ప్రచార మాధ్యమాల్లో మీడియా గ్రూపుల్లో తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పడమటింటి నగేష్, చల్ల గురుగుల రాజుల ఆధ్వర్యంలో యూనియన్లకు అతీతంగా 25 వేల రూపాయలు సేకరించడం జరిగింది. ఈ మొత్తాన్ని పోస్టల్ బాండ్ రూపంలో జర్నలిస్ట్ శంకర్ కుమార్తె సహస్రకు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఇంత మంచి కార్యక్రమానికి ముందుండి విరాళాలను సేకరించిన పడమటింటి నగేష్, చల్లగురువుల రాజు, సంఘ రంజిత్ లను కలెక్టర్ అభినందించారు. తమ వంతు సహాయంగా శంకర్ కుటుంబానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వీలైనంత సాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. బాధితులు జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందినవారు కావడంతో అక్కడి అధికారులతో సంప్రదింపులు జరిపి సాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి, తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు పడమటింటి నగేష్, జిల్లా అధ్యక్షుడు చల్లగురువుల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘ రంజిత్, చల్లూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక పోరాటాలతో దోపిడీని ప్రతిఘటిద్దాం



తొర్రూర్ జూన్ 4 మేజర్ న్యూస్ (సూర్య): దేశవ్యాప్తంగా వివిధ రంగాల కార్మిక వర్గంపై సాగుతున్న దోపిడిని ఐక్య ఉద్యమాల ద్వారా ప్రతిఘటిద్దామని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం అన్నారు. టియుసిఐ మహబూబాబాద్ జిల్లా ప్రథమ మహాసభ తొర్రూర్ పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభకు యూనియన్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి, జక్కుల యాకయ్య అర్వపల్లి వెంకన్నలు అధ్యక్ష వర్గంగా వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన సూర్యా మాట్లాడుతూ దేశంలో ఉన్న 45 కోట్ల మంది కార్మికులు తమ శ్రమ శక్తిని ఖర్చు చేస్తూ అభివృద్ధిని ఉత్పత్తులను పెంచుతుంటే దోపిడి పాలకవర్గాల సహాయంతో పెట్టుబడిదారులు శ్రమ శక్తిని దోచుకుంటున్నారని అన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016లో తీర్పు ఇచ్చిన నేటి పాలక ప్రభుత్వాలు ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును సైతం ఉల్లంఘిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కార్మిక ప్రజాక్షేత్రాలలో నిలదీయాలని పిలుపునిచ్చారు. కార్మికుల శ్రమ శక్తిని దోచుకోవటానికి నూతన లేబర్ కోడ్స్ బహుళ జాతి కంపెనీల దోపిడిని పెంచనున్నాయని ఆరోపించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్నఈ మహాసభలను ఉద్దేశించి



ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ పాలకవర్గ పార్టీలు అమలు గాని హామీలను ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. ఆ మోసాలను ఎండగడుతూ వర్గ పోరాటాలలో పీడితులంతా ఐక్యం కావాలని




పిలుపునిచ్చారు. టియుసిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి రామయ్య రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ కనీస వేతనాలు జీవోలను విడుదల చేయకుండా కాలయాపన చేయటం కార్మికవర్గానికి అపార నష్టం కలిగిస్తుందని ఆరోపించారు. మహాసభల ప్రారంభ సూచికంగా జెండాను జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి ఆవిష్కరించగా అమరవీరుల సంతాప తీర్మానాన్ని జిల్లా కార్యదర్శి బిల్లా కంటి సూర్యం ప్రతిపాదించగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. జిల్లాలోని 13 మండలాల నుండి మున్సిపల్ హమాలి మిల్ డ్రైవర్స్, గ్రామపంచాయతీ రిక్షా, భవన నిర్మాణ కార్మిక రంగొ, హెయిర్ బస్ డ్రైవర్స్, షాప్ వర్కర్స్ తదితర రంగాల కార్మికులు హాజరయ్యారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య డప్పు కళాకారులు ముందు డప్పు డాన్స్ తో ర్యాలీ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ఆర్టీసీ బస్టాండ్ గాంధీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ ఉపాధ్యక్షులు జక్కుల యాకయ్య సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న పాడియాకు వేల్పుల మహేందర్ శ్రీరామ్ పుల్లయ్య సిగ్గం వెంకన్న వడ్లకొండ లక్ష్మయ్య చింత నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ఏనుమాముల, జూన్ 04, మేజర్ న్యూస్ సూర్య: భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.బుధవారం వరంగల్ మండలం ఏనుమాముల, ఖిలా వరంగల్ మండలం అల్లిపూర్ గ్రామాలలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే వర్ధన్నపేట మండలంలో పైలెట్ ప్రాతిపదికన రెవెన్యూ సదస్సులు జరిపి, క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేశామని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని 12 మండలాలోని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20వ తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్ల నేతృత్వంలో రెండు బృందాలను నెలకొల్పి, ప్రతి రోజు ప్రతి మండలంలో రెండు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరిపేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్స్ లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, సమర్ధ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమాల్లో తహశీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.





# పట్టణ సుందరీకరణ పనులు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

### జనగామ బ్యూటిఫికేషన్ పనులను పరిశీలించిన కలెక్టర్

జనగామ అర్బన్, జూన్ 04, మేజర్ న్యూస్ సూర్య: 30 లక్షలతో చేపట్టిన జనగామ పట్టణ సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జనగామ పట్టణానికి సంబంధించి హనుమకొండకు వెళ్లే దారిలో సి.బి.ఎఫ్. నిధులు 30 లక్షలతో నిర్మిస్తున్న ఆర్చి, విద్యుద్దీకరణ పనులను సంబంధిత మునిసిపల్ అధికారులతో కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. జనగామ ముఖద్వారం ప్రయాణికులకు పట్టణ ప్రజలకు ఆకర్షణీయంగా కనిపించే విధంగా సుందరీకరణ పనులను చేపట్టాలని అన్నారు. విద్యుద్దీకరణతో హైవేపై వెళ్లే వారికి కూడా జనగామ ముఖద్వారం అందంగా కనిపించే విధంగా రూపొందిం చాలన్నారు. స్వాగతం తో పాటు ప్రభుత్వ చిహ్నాన్ని కూడా ఏర్పాటు చేయాల న్నారు. అంతేకాకుండా పరిసరాల్లోని చెత్తా చెదారాన్ని తొలగింపజేయాలని అందమైన చెట్లను నాటింప చేయాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్




మహిపాల్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## కేజీబీవీ లలో బాలికల నమోదు సంఖ్యను పెంచాలి



జనగామ అర్బన్, జూన్ 04, మేజర్ న్యూస్ సూర్య: కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యను బలోపేతం చేయుటలో భాగంగా నమోదు సంఖ్యను పెంచాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా విద్యాశాఖ అధికారితో కలిసి 12 మంది కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాలికల విద్యను బలోపేతం చేయవలసిన అవసరం ఉందన్నారు. అందుకొరకు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఆరవ తరగతి నుండి ఇంటర్ వరకు భద్రతతో కూడిన విద్య లభిస్తున్నందున బాలికలను అత్యధికంగా నమోదు చేయవలసిన బాధ్యత ప్రత్యేక అధికారులపై ఉందన్నారు. ప్రణాళికా పరంగా ముందుకు పోవాలని లక్ష్యాలను నిర్దేశించుకోవాలని బడిబాటను ఎంచుకొని గ్రామసభల్లో ప్రజలకు తెలియజేయాలన్నారు. ఇంటర్ ఫలితాలను అడిగి తెలుసుకుంటూ పదవ తరగతి పాసైన విద్యార్థినులు కేజీబీవీ లోనే ఇంటర్ లోని వివిధ కోర్సులలో చేరే విధంగా ప్రోత్సహించాలన్నారు. నిర్ణీత నమోదుకు తక్కువ కాకుండా విద్యార్థుల సంఖ్య పెంచుటకు బోధన సిబ్బంది కృషి చేయాలన్నారు కేజీబీవీ ల ద్వారా అందించే నాణ్యమైన ప్రమాణాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియ చెప్పాలని కేజీబీవీ కల్పించే సౌకర్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.కేజీబీవీ పాటించే నాణ్యత ప్రమాణాలను ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజయ్య ,గరల్స్ చైల్ అభివృద్ధి అధికారి గౌసియా బేగం, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో బీజేపీదే అధికారం

### మోడీ పథకాలు ప్రజలకు వివరించాలి

### 16వ డివిజన్ అధ్యక్షురాలు - జాలిగాపు ప్రసన్న రాంప్రసాద్

### బీజేపీ 16వ డివిజన్ నూతన కమిటీ ఎన్నిక



గీసుగొండ జూన్ 04 మేజర్ న్యూస్ (సూర్య): పార్టీ బలోపేతం బాధ్యత ప్రతీ కార్యకర్తపై ఉంటుందని, బడుగు, బలహీన వర్గాల కోసం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ వైపు ఆకర్షితులయ్యేలా చేయాలని డివిజన్ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న రాంప్రసాద్ ఒక ప్రకటన తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలో పార్టీ అత్యధిక స్థానాల్లో గెలిపించే దిశగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షురాలు మాట్లాడుతూ భారతీయ జనత పార్టీ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రేటర్ వరంగల్ బీజేపీ 16వ డివిజన్ పూర్తిస్థాయి కమిటీని ప్రకటించినట్లు తెలిపారు.నూతన కమిటీలో డివిజన్ ఉపాధ్యక్షులుగా బైకని నాగరాజు,ల్యాద లక్ష్మి,బండారి నాగరాజు,సభవత్ నాగరాజు,డివిజన్ ప్రధాన కార్యదర్శి గా సంకతల శ్రీనివాస్,బొమ్మగాని దిలీప్ కుమార్,డివిజన్ కార్యదర్శులుగా ఆర్.వేణు,సభవత్ జాన్సీ రాణి,జి కె మంజుల,క్ష్మణ చారి,డివిజన్ కోశాధికారి గా బి.సంతోష్ తో పాటు 35 మందిని బీజేపీ డివిజన్ కార్యవర్గ సభ్యులగా ఎన్నుకున్నట్లు డివిజన్ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న రాంప్రసాద్ తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

చెన్నారావుపేట, జూన్ 4 , మేజర్ న్యూస్ సూర్య : మండల పరిధిలోని లింగాపురం గ్రామానికి చెందిన పలువురు నాయకులు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పట రమేష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరి, బుధవారం ఎమ్మెల్యే చేతుల మీద కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా కర్షక పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు నాయకులు తెలిపారు. లింగాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ విద్య కమిటీ చైర్మన్ వేములపల్లి కుమార్ స్వామి, వేములపల్లి శివకృష్ణ, ముదిగొండ రాజు తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య, మాజీ ఉపసర్పంచ్ తప్పేట స్వామి, పండుగ రాజు, చెలగోల రాజు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్టకి కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సహాయం



కన్నాయిగూడెం, జూన్ 04(మేజర్ న్యూస్ సూర్య ): బుధవారం రోజున పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క ) మరియు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు కన్నాయిగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యం. డి. అప్సర్ పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు ఆధ్వర్యంలో సర్వాయి గ్రామపంచాయతీ పరిధిలోని చిత్యాల గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టకి ఆర్థిక సహాయం చేసారు.25వేల రూపాయలు ధనసరి సూర్య (మంత్రివర్యులు సీతక్క కుమారుడు ), కాంగ్రెస్ పార్టీ మండలం ఇంచార్జి జాడి రాంబాబు 10వేల రూపాయలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యం. డి. అప్సర్ పాషా 5వేల రూపాయలు గ్రామస్తులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు, బీసీ సెల్ మండలం అధ్యక్షులు గడ్డం నగేష్, మండల కో ఆర్డినేటర్ దుర్గం ప్రభాకర్, ఐలాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు కోడి తిరుపతి, మాదాసు రాజేందర్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఎమ్మెల్యే కృషి

### వర్ధన్నపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అన్మిరెడ్డి కృష్ణారెడ్డి



వర్ధన్నపేట జూన్ 4 మేజర్ సూర్య: ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటుతో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు కృషి చేశారని వర్ధన్నపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అన్మిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కొరకు వర్ధన్నపేట నియోజకవర్గానికి రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే మంజూరు చేయించారు. అందులో భాగంగా స్కూల్ ను వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రం మున్సిపాలిటీలోనే నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే నాగరాజును కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వ భూమిని సర్వే చేయుటకు తహసీల్దార్ విజయ్ సాగర్ ను ఆదేశించడంతో తహసీల్దార్ విజయ్ సాగర్ తమ టీమ్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ అసిఫ్ , మండల సర్వేయర్ గీత , అసిస్టెంట్ సర్వేయర్ రవీందర్ గౌడ్, జూనియర్ అసిస్టెంట్ సంపత్ లతో కలిసి బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డ్ ( గువ్వల బోడు) దగ్గర ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా అన్మిరెడ్డి కృష్ణారెడ్డి, కమ్మగోని ప్రభాకర్ గౌడ్ లు మాట్లాడుతూ



గత పాలకులు వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రాన్ని పట్టించుకోకపోవడంతో వెనుకబడి పోయిందని భావించి శాసనసభ్యులు . నాగరాజు పట్టుదలతో మున్సిపాలిటీ పరిధిలోనే నిర్మించడానికి కృషి చేస్తునందున కృతజ్ఞతలు తెలుపుతూ ఇంతటి అద్భుతమైన అవకాశాన్ని చెజార్చుకోకుండా పార్టీలకు అతీతంగా నాయకులు, యువకులు, ప్రజలు ఎమ్మెల్యే. నాగరాజుకి సహకరించి రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను నిర్మించేటట్టు కృషి చేయాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ తరుపున విన్నవించుకున్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, వర్ధన్నపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అన్మిరెడ్డి కృష్ణారెడ్డి , అయినవోలు దేవస్థానం చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు తూల్ల రవి, వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిలివేరు శ్రీధర్ యాదవ్, పులి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్స్ మంచాల రామకృష్ణ, తుమ్మల రవీందర్, ఖీమా నాయక్, బెజ్జం పాపారావు, ఐత సుధాకర్,కర్ర శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల కుమారస్వామి, విలాసారపు వెంకట్, బానోత్ బిక్షపతి నాయక్, ఇస్లావత్ లక్మా నాయక్, సుమన్ నాయక్, వెంకట్రాం నాయక్, జామ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లి లో వెలిసిన విద్య కుసుమం సింధూజ



- జేఈఈ అడ్వాన్స్ లో గురుకుల విద్యాసంస్థల్లో స్టేట్ సెకండ్ ర్యాంకు ఆల్ ఇండియా ఎస్సీ కేటగిరీలో 336 ర్యాంక్
- చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించిన సింధుజ
- సింధుజాను అభినందించిన గురుకుల విద్యాసంస్థల సెక్రటరీ వర్షిని ఐఏఎస్



వర్ధన్నపేట జూన్ 4 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన గోలి సింధూజ సోమవారం వెలుబడిన జేఈఈ ఫలితాల్లో సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాలలన్నింటిలో రాష్ట్రంలోనే రెండో ర్యాంకు సాధించారు. అలాగే ఆల్ ఇండియా ఎస్సీ కేటగిరిలో 336 ర్యాంకు సాధించడంతో కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు విద్యా బోధన అందిస్తున్నాయని నిరూపించింది ఈ నిరుపేద విద్యార్థిని సింధుజ. ఈమె ప్రాథమిక విద్య ఒకటవ తరగతి నుండి 3వ తరగతి వరకు ఆర్డిఎఫ్ కల్లెడ. 4వ తరగతి విద్యోదయ హై స్కూల్ నెక్కొండ, 5వ తరగతి నుండి పదవ తరగతి వరకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పర్వతగిరి, ఇంటర్ ఎంపీసీ సీఎంవో ఈ మడికొండ పూర్తి చేశారు. తల్లిదండ్రుల నేపథ్యం గోలి బాబు ప్రైవేట్ స్కూల్ టీచర్ తల్లి కవిత దినసరి కూలీ. బాబు 1989 నుండి 2015 వరకు వర్ధన్నపేట పర్వతగిరి మండలాల్లోని పేద విద్యార్థులకు మ్యాథమెటిక్స్ ట్యూషన్ చెప్పి, ఎందరో విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన పేరు ప్రఖ్యాతులు ఉన్న వ్యక్తి. ఆర్థిక ఇబ్బందుల వల్ల ప్రభుత్వ ఉద్యోగాన్ని పొందలేకపోయారు. చిన్నతనం నుండి తన తండ్రి ఆశయాన్ని నెరవేర్చాలనే తపనతో కృషి పట్టుదలతో కష్టపడి చదివితే పేదరికాన్ని జయించవచ్చునే సంకల్పంతో ఎలాంటి శిక్షణ లేకుండా జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో సింధుజ తన ప్రతిభను చాటుకున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. గురుకుల విద్యాసంస్థల విద్యార్థిని విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ లో అత్యుత్తమ ఫలితాలను సాధించారన్న సమాచారం తెలుసుకున్న గురుకుల విద్యాసంస్థల సెక్రటరీ అలుగు వర్షిని ఐఏఎస్ బుధవారం హైదరాబాద్ తన ఛాంబర్ లో స్టేట్ రెండవ ర్యాంకు సాధించిన సింధుజాను ఆమె తల్లిదండ్రులు కవిత బాబులను అభినందించారు. వారి ఉన్నంత విద్యకు ప్రభుత్వం తరపున అందవలసిన సహాయ సహకారాలను అందించడం కృషి చేస్తామని తెలిపారని సింధుజ తండ్రి బాబు తెలిపారు.

## ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్న భారత జవానులకు ఘన సన్మానం

### స్థానిక ఎస్ఐ మాలోత్ సురేష్

నర్సింహులపేట జూన్ 4 సూర్య మేజర్ న్యూస్. ఆపరేషన్ సిందూర్ యుద్ధంలో భాగంగా సైనికులు చూపిన తెగువకు ఎస్ఐ మాలోత్ సురేష్ ఆధ్వర్యంలో ఘన సన్మానం. గురువారం మండల కేంద్రానికి చెందిన ఊదరి యాకయ్య జవాన్,గుండగాని నాగరాజు జవాన్,లకు పోలీస్ స్టేషన్ లో ఘన సన్మానం నిర్వహించిన పోలీసులు. అనంతరం పోలీస్ స్టేషన్ నుంచి జవానులతో అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించిన స్థానిక ఎస్ఐ మాలోత్ సురేష్. ఈ కార్యక్రమంలో స్థానిక పాత్రికేయ మిత్రులు, వివిధ గ్రామాల నాయకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.










## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలను వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలి

వర్ధన్నపేట జూన్ 4 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ మంజూరు చేసిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలలో వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని ఏర్పాటు చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాను నరసయ్య, రివల్యూషన్ సోషలిస్ట్ పార్టీ ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, ఎమ్మార్పీఎస్ పొలిట్ బ్యూరో సభ్యులు ఈరెల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలను కేటాయించినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ పాఠశాలను వర్ధన్నపేట మండల కేంద్రంలోని నిర్మించాలని అన్నారు. గత ప్రభుత్వాలు ఏర్పాటు చేసినటువంటి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో వర్ధన్నపేట నియోజకవర్గానికి కేటాయించినప్పటికీ ఆ పాఠశాలను హనుమకొండ జిల్లా కు సంబంధించిన మండలాలలో నిర్మించడం వలన వర్ధన్నపేట మండలంలో ఎలాంటి గురుకుల పాఠశాల లేకుండా పోయిందని అన్నారు. ఈ పాఠశాలలు ఎంపికలో భాగంగా హనుమకొండ జిల్లాకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎంపిక రావడం జరిగింది అదేవిధంగా వరంగల్ జిల్లాకు వర్ధన్నపేట నియోజకవర్గం ఎంపిక చేయడం జరిగింది అని కావున వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం లోనే ఈ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలను నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదు

### విద్యుత్ శాఖ డిఈఈ వై రాంబాబు



స్టేషన్ ఘనపూర్, జూన్04,మేజర్ న్యూస్(సూర్య):ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదని విద్యుత్ శాఖ డిఈఈ వై .రాంబాబు అన్నారు.స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలోని శివునిపల్లి సెక్షన్ లైన్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న ముక్కెర కొమురయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా బుధవారం స్థానిక శ్రీరస్తు ఫంక్షన్ హాలులో 327 యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ అభినందన సభలో డిఈఈ రాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రతి ఉద్యోగి ప్రజలకు అంకిత భావంతో మెరుగైన సేవలు అందించినప్పుడే ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు.కొమురయ్య చేసిన సేవలు అందరి మదిలో ఉంటాయని ఆయన ఉద్యోగ విరమణ తరువాత జీవితాన్ని ఆయురారోగ్యాలతో సంతోషంగా గడుపుతూ ఉండాలని డీఈఈ కోరారు. అనంతరం కొమురయ్య దంపతులను శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో 327 రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం ఐలేష్,రాష్ట్ర చీఫ్ వైస్ ప్రెసిడెంట్ చిట్టిపెల్లి నరందర్ రెడ్డి,జిల్లా సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వీరాంజనేయులు,వర్కింగ్ ఎం.మహేందర్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఇనుగాల వేంకటేశ్వర రెడ్డి,యూనియన్ స్టేషన్ ఘనపూర్ డివిజన్ అధ్యక్ష కార్యర్శులు ఒ.యాదగిరి,బి.రాజ్ కుమార్,జనగామ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు,రవీందర్ రెడ్డి, కె.విజయ్ కుమార్,ఏడిఈ రణధీర్ రెడ్డి,ఏఈలు శివకుమార్ ,లక్ష్మీ నారాయణ, డివిజన్ కోషాధికారి గబ్బేట సుధాకర్, సీనియర్ నాయకులు వాసం శ్రీధర్,వై. రాజేందర్, సాంబరాజ్, పెద్ది రెడ్డి,ఎండి ఫయాజ్, నర్సింహరెడ్డి,ఎండి అన్వర్ పాషా,సాయిబాబు,సురేందర్ రెడ్డి, విద్యుత్ సిబ్బంది,యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## పరకాల ఆర్డిఓ డాక్టర్ కె నారాయణ




పరకాల, జూన్ 04, మేజర్ న్యూస్ సూర్య: భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఆర్డిఓ కే నారాయణ తెలిపారు.బుధవారం పరకాల డివిజన్ లోని గ్రామాలలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో ఆర్డిఓ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసు కున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. అక్కంపేట లో 141, సింగరాజు పల్లి లో 58, వెంకటాపూర్ లో 140, హుస్సేన్ పల్లి లో 30 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని స్పష్టం చేశారు. మండలాలోని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20వ తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్స్ లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును పరిశీలన జరిపి, సమర్ధ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో తహసిల్దారులు, రెవెన్యూ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు






# పెద్దాపూర్ గ్రామంలో నల్ల పోచమ్మ ఆలయ నిర్మాణానికి అంకురార్పణ

## ఆలయ నిర్మాణానికి గ్రామస్థుల తీర్మానం

భూపాలపల్లి రూరల్ జూన్ 4 మేజర్ న్యూస్ సూర్య; మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో నల్ల పోచమ్మ ఆలయ నిర్మాణానికి బుధవారం అంకురార్పణ చేశారు. పంబాల పూజారి రౌతు కిషోర్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు ఎస్సీ కాలనీ సమీపంలో పాత స్థలాన్ని మరోసారి గుర్తించి, పసుపు కుంకుమ సమర్పించి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ... ఆలయ నిర్మాణానికి ఇదే గ్రామానికి చెందిన బైరెడ్డి వెంకట్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డిలు దాతలుగా ముందుకు రావడం జరిగింద న్నారు. ఇందులో భాగంగా నేడు



స్థలాన్ని గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈనెల 11న ఉదయం 7 గంటలకు ఆలయ నిర్మాణానికి ముగ్గు పోయడం జరుగుతుందని కావున గ్రామ మహిళలు పసుపు కుంకుమ కొబ్బరికాయలతో అధిక సంఖ్యలో హాజరై పూజలో పాల్గొని విజయవంత చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెరుమాండ్ల రాజేశ్వర్, గట్టు మహేందర్, బిరుదు రాములు, వడ్లకొండ నాగరాజు, ఎర్రం సతీష్ కుమార్, పెరుమాండ్ల నవీన్,కన్నూరి కుమార స్వామి,కత్తి తిరుపతి, ముక్కెర రాజు, పైతరి సదయ్య, గాజుల వెంకటస్వామి, సుంకరి ప్రమోద్, గట్టు రమేష్, తోడేటి విజేందర్, కసుబోజుల రమేష్,పబ్బ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు భూ భారతి ని వినియోగించుకోవాలి




గీసుగొండ జూన్ 04 మేజర్ న్యూస్ (సూర్య)భూభారతితో గ్రామాల్లో ఉన్న భూముల సమస్యలు పరిష్కారం అవుతాయని అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు.మండలంలోని బొడ్డు చింతలపల్లి,రామచంద్రపురం గ్రామాల్లో బుధవారం భూ భారతి గ్రామసభలు జరిగాయి.ఈ గ్రామసభలో బొడ్డు చింతలపల్లి నుండి 80,రామచంద్రపురం గ్రామాల నుండి 46 దరఖాస్తులు వచ్చినట్లు ఆమె తెలిపారు. పట్టా కాని భూములు.రైతు పేర్లు తప్పులు దొర్లిన.సర్వేనెంబర్ తప్పులుగా నమోదైన,విస్తీర్ణం లో తప్పులు ఉన్న రైతులు భూభారతిలో దరఖాస్తు చేసుకుంటే రెవెన్యూ అధికారులు వాటిని పరిశీలించి సరి చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ రియాజుద్దీన్. డిటి రవీందర్.ఆర్.ఐ లు శ్రీధర్, సాంబయ్య రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

### రేగొండ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రవీందర్ రెడ్డి



రేగొండ, జూన్ 04,మేజర్ న్యూస్ (సూర్య) : రేగొండ టౌన్ అధ్యక్షులుగా ఏనుగు రవీందర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఉమ్మడి రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు ఇప్పకా యల నర్సయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకటనలోని వివరా ల ప్రకారం.. భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణ రావు ఆదేశాల మేరకు రవీందర్ రెడ్డిని ఏకగ్రీవంగా నియమించినట్టు తెలిపారు. నిబద్ధత కలిగిన కార్యకర్తగా మండల కేంద్రంలో అహర్నిశలు పార్టీ కోసం పని చేస్తూ గుర్తింపు కలిగినందున రేగొండ టౌన్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. రేగొండ టౌన్ అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు, జిల్లా, మండల నాయకులకు రవీందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తన పై నమ్మకంతో టౌన్ అధ్యక్ష పదవి ఇచ్చినందుకు పార్టీ కార్యక్రమాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెలుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని రవీందర్ రెడ్డి తెలిపారు.

# కొడవటంచ ఆలయ అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి



### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

రేగొండ,జూన్ 04, మేజర్ న్యూస్ (సూర్య) : కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని భూపాల పల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం కొడవటంచ గ్రామంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన నాణ్యతతో పూర్తి చేయాలని బుధవారం వివిధ శాఖల అధికారులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశించారు. ఆలయ అతిథి గృహంలో ఎమ్మెల్యే జీఎస్సార్ ఆలయ కమిటీ



చైర్మన్, దేవాదాయ శాఖ, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, రూరల్ వాటర్ సప్లై అధికారులు, గుత్తేదార్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల అధికారులకు



ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. గణపురం మండలం బుద్దారం నుండి రేగొండ మండలంలోని కొడవటంచ వరకు జరుగుతున్న రెండు వరుసల రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. భాగిర్తిపేట స్టేజీ, రేగొండ పోలీస్ స్టేషన్, లింగాల క్రాస్ వద్ద జరుగుతున్న ఆర్చి పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఆలయ గర్భ గుడి పనులు, కాంపౌండ్ వాల్, ఆలయ మాడ వీధుల్లో సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ పనులు, మరుగుదొడ్ల నిర్మాణ పనులు ఇతర అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించారు. అన్ని అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంకు ఆహ్వానించనున్నట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే బాలాలయంలో ప్రత్యేక పూజలు చేసి, గర్భగుడి వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మహేష్, ఆలయ చైర్మన్ భిక్షపతి, ఎన్ఎస్ఆర్, పున్నం రవి, పలువురు నాయకులు, వివిధ శాఖల అధికారులు,ధర్మకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ఎండి కాజా మియా సతీమణి షబీర బేగం మరణించడంతో ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి డిఎస్ రెడ్యా నాయక్



నర్సింహులపేట జూన్ 4 సూర్య మేజర్ న్యూస్. తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ఎండి కాజా మియా సతీమణి షబీర బేగం బుధవారం మరణించడంతో ఆమె పార్థీవ దేహానికి నివాళులర్పించి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుడిని ప్రార్థించారు. ఎల్లవేళలా వారి కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీనియర్ బిఆర్ఎస్ నాయకులు బండ బిక్షం రెడ్డి, టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు బండి రమేష్, మాజీ ఉపసర్పంచ్ నాగన్న, బొల్లం రమేష్ బాబు, గండి సతీష్, సంపేట సమ్మయ్య, పెరటి సుధాకర్ తదితరు నాయకులు పాల్గొన్నారు.



## వరి,పెసర మూల విత్తనాల కిట్ల పంపిణీ..



కేసముద్రం,జూన్ 4: నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా బుధవారం కేసముద్రం విలేజ్ రైతు వేదిక యందు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు తయారు చేసిన వరి, పెసర మూల విత్తనాల కిట్లను మండలంలోని 15 రెవెన్యూ గ్రామాల రైతులకు, ప్రతి రెవిన్యూ గ్రామం నుంచి ముగ్గురు అభ్యుదయ రైతులకు ప్రతి రెవెన్యూ గ్రామానికి రెండు వరి, ఒక పెసర మిని కిట్లను కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న అధ్యక్షతన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వం రైతులకు వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు తయారు చేసిన నాణ్యమైన వరి, పెసర విత్తనాలను, అభ్యుదయ రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఇటువంటి విత్తనాలను గ్రామస్థాయి లో అభ్యుదయ రైతులు శాస్త్రవేత్తల సలహా సూచనలతో ఉత్పత్తి చేసి గ్రామంలో ఉన్న రైతులకు పంపిణీ చేసి వచ్చే సీజన్లో తక్కువ ఖర్చుతో విత్తనాలను సరఫరా చేయాలని మార్కెట్ చైర్మన్ సూచించారు. దీనివలన విత్తన ఖర్చులు తగ్గి రైతుకు మంచి నాణ్యమైన దిగుబడులు వస్తాయని,రైతులు విత్తన కంపెనీల మీద ఆధారపడకుండా వారి యొక్క విత్తనాలను వారి గ్రామంలోనే స్వతహాగా తయారు చేసుకోవాలని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి రైతులను కోరారు. కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న మాట్లాడుతూ..కేసముద్రం మండలానికి 15 రెవెన్యూ గ్రామాలకు గాను 30 వరి కిట్లను, 15 పెసర కిట్లను అభ్యుదయ రైతులకు పంపిణీ చేశామని తెలిపారు.అదే విధంగా రైతులను ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న మాట్లాడుతూ..విత్తనం వేసినప్పటినుంచి పంట చేతికి వచ్చే వరకు విత్తన ఉత్పత్తి చేసే ప్రక్రియలో భాగంగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేసముద్రం, ధన్నసరి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి అల్లం నాగేశ్వరరావు, జిల్లా ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి,సొల్లేటి జయపాల్ రెడ్డి, బండారు వెంకన్న,కదిరే సురేందర్, గుగులోత్ దస్రూ నాయక్, మార్కెట్ డైరెక్టర్లు చిదురాల వసంతరావు, చింతకుంట్ల యాదగిరి, వివిధ గ్రామాల అభ్యుద రైతులు, కేసముద్రం మండల వ్యవసాయ విస్తరణ అధికారులు,డి. రాజేందర్, శ్రీనివాస్, సాయిచరణ్, రవి వర్మ, లావణ్య పాల్గొన్నారు.

## రాజకీయ కక్షతోనే మాజీ సీఎం కేసీఆర్ కు నోటీసులు...

### కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు వాంకుడొత్ తరుణ్ నాయక్..



కేసముద్రం, జూన్ 4: రాజకీయ కక్షతోనే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ సీఎం కేసీఆర్ కు నోటీసులు జారీ చేసిందని కేటీఆర్ సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వాంకుడోత్ తరుణ్ నాయక్ ఆరోపించారు. బుధవారం తరుణ్ నాయక్ మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కేవలం మూడు బ్యారేజీలే కాదని ఆ ప్రాజెక్టులో 21 పంప్ హౌస్‌లు, 15 రిజర్వాయర్లు, 200 కిలోమీటర్ల మేర టన్నెల్ లు, 1500 కిలోమీటర్ల మేర కాలువలు ఉన్నాయని,అంత భారీ ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయి 35 శాతం తెలంగాణ భూభాగానికి నీళ్లు అందిస్తున్నట్లు తెలిపారు.40 టీఎంసీలతో హైదరాబాద్‌కు శాశ్వతంగా నీళ్లు ఇచ్చే ప్రాజెక్టు కాళేశ్వరం అని మన పరిశ్రమలకు 16 టీఎంసీల నీళ్లు అందించే ప్రాజెక్టు కాళేశ్వరం అని, 90 మీటర్ల అడుగున ఉండే నీళ్లను 600 మీటర్లపైకి ఎత్తిపోసే ప్రాజెక్టు నిర్మించిన మాజీ సీఎం కేసీఆర్ కే దక్కుతుందని, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలలో కూడా అంతపెద్ద ప్రాజెక్టును కట్టాలన్న ఆలోచన రాదని అన్నారు.40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించే ప్రాజెక్టుపై కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, కేసీఆర్ ను అప్రతిష్ట పాలు చేయడానికి మాత్రమే కాళేశ్వరం కమిషన్ వేసిందని కేటీఆర్ సేన మానుకోట జిల్లా అధ్యక్షులు వాంకుడోత్ తరుణ్ నాయక్ ఆరోపించారు.

# గుడిసె వాసులలో నివసిస్తున్న చిన్నారులకు చదువుకోవాలని విద్యపై అవగాహన



జనగామ టౌన్ జూన్ 04(సూర్య):-జనగామ పట్టణంలోని గ్రేన్ మార్కెట్ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న గుడిసెవాసుల ప్రాంతాల్లో చిన్నారులు బాలబాలికలతో విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు చదువుకోవాలని దగ్గర్లో ఉన్న గవర్నమెంట్ స్కూల్స్ లో చేర్పించేందుకు ఎలాంటి సమస్యలు ఉన్న ఉండగా ఉంటామని జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయ సహకార అందిస్తామని జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మరియు టీం సభ్యులు పాల్గొని విద్యపై అవగాహన కల్పించి నిరుపేద కుటుంబంలో ఉన్న బాల బాలికల కు చదువుపై అవగాహన కల్పించి గవర్నమెంట్ స్కూల్లో విద్యానందించేందుకు దగ్గరలో ఉన్న పాఠశాలలో మాట్లాడేందుకు పిల్లలకి వారి కుటుంబాలకు విద్యపై అవగాహన కల్పించడం జరిగింది తెలిసిన ఎక్కడైనా చదువుకోకుండా నిరుపేద కుటుంబాల పిల్లలు ఉంటే మాకు సమాచారం అందిస్తే వారికి మేము దగ్గరలో ఉన్న స్కూలు చేర్పించడానికి ప్రయత్నం చేస్తాము ఈ సందర్భంగా మాట్లాడుతూ మీ మీ గ్రామ స్థాయిలో మండల స్థాయిలో నిరుపేద కుటుంబాలలో గుడిసె వాసులలో నివసిస్తున్న బాల బాలికలకు చదువుపై అవగాహన కల్పించాలని స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సహకారం అందించవలసిందిగా ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు

# ప్రజలకు అందుబాటులో యువజన కాంగ్రెస్





**- ఏ సమస్య ఉన్న తమను సంప్రదించండి**

**- సమస్య పరిష్కారం కోసం ప్రణవ్ బాబు తో మాట్లాడి కృషి చేస్తాం.**

**- దూడ శ్రీకాంత్**

**- వైట్ టీషర్ట్ కార్యక్రమంలో భాగంగా మర్రిపల్లి గూడెం లో అంబేద్కర్, గాంధీ విగ్రహాలను నీటితో శుభ్రం చేసిన యువజన కాంగ్రెస్ నేతలు**

కమలాపూర్ జూన్ 04 మేజర్ న్యూస్ సూర్య :- కేంద్రంలోని బిజెపి నియంతృత్వ పాలనను చమరగీతం పాడాల్సిన అవసరం ఉందని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ అన్నారు. వైట్ టీ షర్ట్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మర్రిపల్లి గూడెం గ్రామంలో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుల్ల వెంకటేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్, గాంధీ విగ్రహాలను నీటితో శుద్ధిచేసి భారత రాజ్యాంగ పీఠిక పై ప్రమాణం చేసి అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామన్నారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ప్రజల పక్షాన నిలబడి కొత్త ఉద్యమాన్ని తీసుకువచ్చారని వైట్ టీ షర్ట్ అనే కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించేలా తెలంగాణ యువజన కాంగ్రెస్ తో ప్రారంభించారన్నారు. రాహుల్ గాంధీ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైట్ టీ షర్ట్ ఉద్యమానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. వైట్ టీ షర్ట్ వస్త్రం ముక్క కాదని, ఇది మన ఐదు మార్గదర్శక సూత్రాలు అయిన కరుణ, ఐక్యత, అహింస, సమానత్వం, అందరికీ పురోగతి మార్గదర్శకాలకు వైట్ టీ షర్ట్ చిహ్నంగా నిలుస్తుందన్నారు. వైట్ టీ షర్ట్ కార్యక్రమంతో గ్రామాల్లోకి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని సమస్యల పరిష్కారానికి యువజన కాంగ్రెస్ కృషి చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడం జరుగుతుందన్నారు. యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ కి వెన్నుముక లాంటిదని పేర్కొన్నారు. కేంద్రం ప్రభుత్వం నియంత పాలనను అంతం చేయడానికి యువజన కాంగ్రెస్ ఉద్యమిస్తుందని రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే యువజన కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టు శ్రీధర్ యూత్ కాంగ్రెస్ నాయకులు జక్కుల రాజు, ఏలిమి రాజు, ఎండి రహమాన్, పుల్ల కిరణ్, కంకటి కృష్ణ, మెరుగు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీ డబ్ల్యూ జే ఎఫ్ సన్నాహక కమిటీ ఎన్నికల్లో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య



జనగామ,టౌన్ జూన్ 04(సూర్య):-జర్నలిస్ట్ ల సమస్యలపై ముందుండి పోరాడే ఏకైక సంఘం టీ డబ్ల్యూ జే ఎఫ్(తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్) అని రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య అన్నారు. బుధవారం జనగామ పట్టణంలోని పూసల భవన్ వేడుకల మందిరంలో నిర్వహించిన సమావేశంలో మామిడి సోమయ్య మాట్లాడుతూ టీ డబ్ల్యూ జే ఎఫ్ జనగామ జిల్లాలో సన్నాహక కమిటీని ఏర్పాటు చేశామని, గతంలో ఉన్న కమిటీ రద్దు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సన్నాహక కమిటీలో నీల నరేష్ బాబు(మెట్రో),గూడూరు లెనిన్(ప్రజాజ్యోతి),చింతకింద కృష్ణమూర్తి(వరంగల్ వాయిస్),బొడ్డు రంజిత్(జనంసాక్షి),గూడూరు కరుణాకర్(తెలంగాణ ముచ్చట్లు),కందుల నర్సింగరావు(జనం),వేముల నర్సింగం(జ్యోతి),కుచన సుప్రీం(టీ ఛానెల్),గోవర్ధన్(దిశ) ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా సన్నాహక కమిటీ సభ్యులు నీల నరేష్ బాబు మాట్లాడుతూ జర్నలిస్ట్ ల సమస్యలపై ఎల్లప్పుడూ పోరాడుతానని తెలిపారు. ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్ గౌడ్,బండి విజయ్ కుమార్ ,జిల్లా నాయకులు పర్శరాములు చెల్లోజు నవీన్ చారి,భాస్కర్ దిగోజు సాంబయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల కమిటీ ఎన్నిక



శాయంపేట, జూన్ 4,మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని బిజెపి మండల కమిటీని బుధవారం మండలం అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ప్రకటించారు. నూతనంగా ప్రకటించిన కమిటీలో మండల ఉపాధ్యక్షులుగా పోల్ మహేందర్,రేణుకుంట్ల చిరంజీవి, కోమటి రాజశేఖర్, లావుడియా జ్యోతి, మండల ప్రధాన కార్యదర్శులుగా మామిడి విజయ్, భూతం తిరుపతి, కార్యదర్శులుగా మేకల సుమన్, కొంగర భారతి, వంగరి శివశంకర్, జున్నుతుల జీవన్ రెడ్డి, కోశాధికారిగా కుక్కల మహేష్ పేర్లను ప్రకటించారు.అనంతరం రామక్రిష్ణ మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు భారతీయ జనతా పార్టీ భావజాలాన్ని మండలంలో విస్తరింప చేస్తారని,రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ గెలుపు కొరకు కృషి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ధ్రువీకరణ పత్రాలు



కమలాపూర్ జూన్ 04 మేజర్ న్యూస్ సూర్య :- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పటిష్టంగా అధికారుల పర్యవేక్షణలో లబ్ధిదారుల జాబితాను తయారు చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా బుధవారం కమలాపూర్ మండలంలోని భీంపల్లి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు పంచాయతీ కార్యదర్శి ఝాన్సీ ఇందిరమ్మ ఇళ్ల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. లబ్ధిదారుల జాబితా పారదర్శకంగా జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పది ఏళ్ల కళ నెరవేరిన వేళ పేద ప్రజల కళ్ళల్లో వెలుగులు నింపిన కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు రుణపడి ఉంటామని తెలిపినట్లు వారు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని మొదటి విడతలో ఇల్లు రాలేదని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని తప్పకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తుందని అన్నారు.

10 ఏళ్లలో పేద ప్రజలకు గత ప్రభుత్వం ఏమీ చేయలేదని, ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పైసా శరత్, మహమ్మద్ తాజ్, రవిచందర్, పావని, కురిమిండ్ల రమ, మాజీ సర్పంచ్ పద్మా కుమారస్వామి కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వాసాల శ్రీనివాస్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిక్షపతి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట శంకరయ్య, తాళ్లపల్లి కుమారస్వామి, తాళ్లపల్లి గణేష్, ఎలుగం రవి, కొల్లూరి రమేష్, రఫీ, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో సోలార్ విద్యుత్



### అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి

ఆత్మకూరు జూన్ 04, మేజర్ న్యూస్ (సూర్య):బుధవారం ఆత్మకూరు మండల కేంద్రం లోని క్రీడా ప్రాంగణం సమీపంలో సర్వేనెంబర్ 997 లో సోలార్ ప్లాంట్ ఏర్పాటు గురించి అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి స్థల పరిశీలన చేశారు.సోలార్ ప్లాంట్ ఏర్పాటు వల్ల ఆత్మకూరు అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇందుకు గ్రామ ప్రజలు రైతులు సహకరించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రభుత్వ అధికారులు మండల తహసిల్దార్ జగన్ మోహన్ రెడ్డి ఎం శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కమలాపురం రమేష్ సీనియర్ నాయకులు ఎనక తల రవీందర్ ,మాజీ జెడ్పిటిసిలు కక్కర్ల రాధిక రాజు, అంబటి రాజస్వామి, మాజీ ఎంపీపీలు మార్క సుమలత రజనీకర్ మాజీ సర్పంచులు పర్వతగిరి రాజు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బయ్య రాజు కుమారస్వామి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు పరికిరాల వాసు, బరుపట్ల కిరీటి, రైతు కిసాన్ మిత్ర రేవూరి జయపాల్ రెడ్డి ,కోల రమేష్, మంత్రుర్తి రవీందర్, రేవూరి రణధీర్ రెడ్డి ,మాదిరెడ్డి ప్రతాప్ రెడ్డి మొదలగు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు

# కొత్తగూడ బీజేపీ మండల కార్యవర్గం ఎన్నిక

కొత్తగూడ జూన్ 04 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండలం బీజేపీ పూర్తి స్థాయి కార్యవర్గం ఏర్పాటు చేశారు. బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం , బీజేపీ ములుగు జిల్లా ఎన్నికల ఇంచార్జి పెసరు విజయచందర్ రెడ్డి ఆదేశాలతో పూర్తి స్థాయి మండల కార్యవర్గాన్ని బీజేపీ మండల అధ్యక్షులు యాదగిరి.మురళి ప్రకటించారు.బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు గా బోనాల ప్రవీణ్ చారి, వజ్జ రవి,బీజేపీ మండల ఉపాధ్యక్షులు గాబుర్కా సారంగపాణి,కొట్టె శ్రీను,ఇద్దాం నర్సయ్య, వాసం కొమ్మలు,బీజేపీ మండల కార్యదర్శులుగా బోడ.బిందుజా,జాడి అశోక్, భాగ్యమ్మ,కవిత, మండల కోశాధికారి గా తుపాకుల పరుశురాం,మండల కార్యవర్గ సభ్యులు గా కుమార్, రాములు, యాకయ్య, శరత్, సురేష్, శ్రీను,భూపాల్, వీరాస్వామి, లక్ష్మి, తదితరులను ప్రకటించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ.నవీన్ నాయక్, మండల నాయకులు సిరబోయిన. యాకయ్య, బోడ. సుమన్, తదితరులు పాల్గొన్నారు.



## భూ భారతి చట్టాన్ని అవసరం ఉన్న ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి

### తహసిల్దార్ చందా నరేష్



నెల్లికుదురు జూన్ 4 మేజర్ న్యూస్(సూర్య) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాఅమలులోకి తెచ్చిన భూ భారతి చట్టాన్ని అవసరం ఉన్న ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలనితహసిల్దార్ చందా నరేష్ అన్నారు.బుధవారం మండలంలోని నైనాల,ఆలేరు గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సునుతహసిల్దార్ చందా నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించి,దరఖాస్తు స్వీకరించారు.అనంతరంఆయన మాట్లాడుతూరైతులు భూ సమస్యలు ఏమి ఉన్న భూభారతి చట్టాన్నివినియోగించుకొనిసమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు.ఆలేరు గ్రామ సదస్సులో32 దరఖాస్తులు,నైనాల గ్రామ సదస్సులో29 దరఖాస్తులువచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ హౌస్ స్లాబ్ పనులను ప్రారంభించిన ఎంపీడీవో క్రాంతి...



కేసముద్రం, జూన్ 4: రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో తొలుత ప్రతి మండలంలో రూ.5 లక్షల వ్యయంతో నమూన గా ఒక ఇందిరమ్మ ఇల్లును నిర్మించి ఆ విధంగా ఇల్లు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు ప్రదర్శించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో కేసముద్రం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రారంభించిన మోడల్ హౌస్ నిర్మాణ పనులు ఇంతకుముందు స్లాబ్ లెవల్ వరకు చేయగా బుధవారం స్లాబ్ పనులకు ఎంపీడీవో క్రాంతి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా త్వరితగతిన మోడల్ హౌస్ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ హరిప్రసాద్, హౌసింగ్ ఏఈలు లాల్ సింగ్, అభినయ్, ఎంపీడీవో కార్యాలయ టైపిస్ట్ కృష్ణ కుమార్ తో పాటు పవన్ పాల్గొన్నారు.

## అక్కంపేటలో రెవెన్యూ సదస్సు



ఆత్మకూరు జూన్ 04, మేజర్ న్యూస్ (సూర్య):బుధవారం ఆత్మకూరు మండలంలోని అక్కంపేట రెవెన్యూ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించిన ఆత్మకూర్ తాసిల్దారు జగన్మోహన్ రెడ్డి ఇతర రెవెన్యూ సిబ్బంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆత్మకూరు మండల సమన్వయ కమిటీ సభ్యులు, ముద్దం సాంబయ్య, ఎనకతల రవీందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్దం కృష్ణంరాజు, మాజీ సర్పంచులు, ఎనకతల విజయ హంసాలు , మాదాసి కుమారస్వామి , మాజీ ఎంపిటిసి ఇందిరా రాజిరెడ్డి , వాసరి భద్రయ్య, శీలం నరేష్, సుధాకర్, గ్రామ రైతులు పాల్గొన్నారు

# నాణ్యమైన విత్తనం లాభసాటి వ్యవసాయానికి సోపానం



### రైతులకు వరి పెసర విత్తనాలపంపిణీ......

నెల్లికుదురు జూన్ 4మేజర్ న్యూస్(సూర్య) రైతులు పండించే పంటకు నాణ్యమైన విత్తనాలులాభసాటి వ్యవసాయానికి సోపానం అని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్కే యాస్మిన్ అన్నారు.బుధవారంమండల కేంద్రంలోని రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం,ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆధ్వర్యంలోమండల వ్యవసాయ శాఖఅధికారులురైతులకు వరి పెసర విత్తనాలనుపంపిణీ చేశారు.అనంతరంమండల వ్యవసాయఅధికారి ఎస్కేయాస్మిన్ మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూగ్రామానికి ఇద్దరు రైతుల చొప్పున, గ్రామానికి ఒక్కరు చొప్పునవిత్తనాలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ఈ నాణ్యమైన మూలవిత్తనంవాడి కనీసం10 నుండి 15%దిగుబడిని పెంచుకోవచ్చని అన్నారు.ఈ విత్తనాన్ని సాగు చేసినప్పుడు ఇందులోని మెలకువలు పాటిస్తేరైతులు కనీసం రెండు నుండి మూడు సంవత్సరాలు విత్తనాన్ని వాడుకోవచ్చు అని అన్నారు.విత్తనాలు పంపిణీ చేసిన రైతులకు శాస్త్రవేత్తలు తగిన సలహాలు సూచనలు చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలోవ్యవసాయ విస్తరణ అధికారులువి ప్రవీణ్,ఈ రవి,ఏ ప్రతిభ,ఆర్ చందన వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు



భీమదేవరపల్లి, జూన్ 04(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో బాల్యవివాహాన్ని ఐసిడిఎస్, చైల్డ్ లైన్ అధికారులు బుధవారం అడ్డుకున్నారు. బాల్య వివాహం జరుగుతుందని సమాచారం మేరకు గ్రామానికి చేరుకున్న జిల్లా చైల్డ్ లైన్ సూపర్వైజర్ ప్రభ వివాహాన్ని నిలిపివేశారు. ఐసిడిఎస్ అధికారుల కథనం మేరకు.. హనుమకొండ కు చెందిన ఓ యువకుడితో ముల్కనూర్ గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికకు పెళ్లి చేస్తున్నారని 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం రావడం జరిగిందని వారు తెలిపారు. సమాచారం అందిన వెంటనే పోలీస్ శాఖ, రెవిన్యూ శాఖ సిబ్బందితో కలిసి వివాహం జరిగే ప్రదేశానికి వెళ్లి అడ్డుకున్నట్లు తెలిపారు. బాలిక తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. బాలికకు వివాహ వయస్సు రాకుండా పెళ్లి చేయరాదన్నారు. బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను వారికి వివరించారు. బాల్య వివాహాలు చేస్తే కఠినమైన కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ సాయిబాబు హెచ్చరించారు. వీరి వెంట డిసిపిఓ సోషల్ వర్కర్ సునీత, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనిత, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజు, పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్, సిబ్బంది శ్రీనివాస్, యాకుబ్ పాషా, జగన్ తదితరులు ఉన్నారు.

# భూభారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి...

### మహబూబాబాద్ ఆర్డీఓ కృష్ణవేణి...

### భూ భారతి రెవెన్యూ సదస్సులను సందర్శించిన ఆర్డిఓ..

కేసముద్రం, జూన్ 4: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ ఆర్డిఓ కృష్ణవేణి అన్నారు. బుధవారం మండలంలోని అన్నారం, ఉప్పరపల్లి గ్రామాలలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులను ఆర్డిఓ కృష్ణవేణి సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల నుండి వస్తున్న వినతుల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్డీవో కృష్ణవేణి మాట్లాడుతూ.. భూభారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల తహసీల్దార్ వివేక్, డిప్యూటీ తహసిల్దార్ రాగం ఎర్రయ్య, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.



### ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత



భీమదేవరపల్లి, జూన్ 04(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు బుధవారం అధికారులు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. మండలంలోని ముల్కనూరులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎమ్మార్వో రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి 338 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. మండల వ్యాప్తంగా 537 మందిని ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎంపిక చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సునీత రాణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ
### - జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ రవి



దంతాలపల్లి జూన్04( సూర్య న్యూస్) మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను దంతాలపల్లిలో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది, రాబోవు వర్షాకాలం దృష్ట్యా సరిపడ మెడిసిన్ ను ఇండెంట్ పెట్టాలని ప్రజలకు అందుబాటులో వైద్య సిబ్బంది ఉండాలని మందులను సకాలంలో అందించాలని సూచించారు గ్రామాల్లో,మెడికల్ క్యాంపు నిర్వహించాలని చెప్పడం జరిగినది.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హాజరు పట్టిక,ల్యాబ్, డెలివరీ రూమ్ లో పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్య డాక్టర్ కవిత వైద్య సిబ్బంది మంగమ్మ సుభద్ర తదితరులు పాల్గొన్నారు

### భూ సమస్యల పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు



భీమదేవరపల్లి, జూన్ 04(మేజర్ న్యూస్ సూర్య):భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్వో రాజేష్ తెలిపారు. బుధవారం మండలంలోని కొప్పూరు గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతుల నుండి భూ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. కొప్పూరు గ్రామానికి సంబంధించి 93 దరఖాస్తులు వచ్చాయని ఎమ్మార్వో రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ.. రైతులు తమ భూహక్కులకు సంబంధించిన పూర్తి ఆధారాలతో దరఖాస్తులు చేసుకుంటే భూభారతి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం భూ హక్కులు కల్పిస్తామని తెలిపారు. రైతులు, భూ యజమానులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సూర్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, సర్వేయర్ విజయ్ భాస్కర్, సిబ్బంది చీమన్ నాయక్, సాయి, తిరుపతి, సతీష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పథకం ప్రజల జీవితాలలో వెలుగు నింపే పథకం



### - పేదవాడి కల సహకారం కాంగ్రెస్‌తోనే సాధ్యం
### - మరిపెడ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్
### - ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ

మరిపెడ,జూన్04,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో సీతారాంపురం కాలనీలో మూడో వార్డు,నాలుగో వార్డు లో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించిన పట్టాలను లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా ఎంతోమందికి ఇళ్ల కలను నెరవేర్చే దిశగా ముందడుగు పడిందని అన్నారు.ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి తాజుద్దీన్ అర్హులైన లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందజేశారు.మూడో వార్డు,నాలుగో వార్డు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్ మాట్లాడుతూ..."ఇందిరమ్మ పథకం ప్రజల జీవితాలలో వెలుగు నింపే కార్యక్రమం.ప్రతి అర్హుడికి గృహసౌకర్యం అందించాలన్నదే మా ప్రభుత్వలక్ష్యం" అని తెలిపారు.ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తూ బడుగు బలహీన ప్రజలందరికీ సమన్యాయం చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకురావడానికి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏడవ వార్డుమాజీ కౌన్సిలర్ గుండగాని వెంకన్న గౌడ్, బయ్య లింగయ్య, గంగులు,సయ్యద్ సర్వర్, షేక్ యాకుబ్ పాషా,బొల్లం రవి రామగిరి సత్యనారాయణ,అనంతగిరి రవి,భాషిత్ ఖాన్,రవి కాంగ్రెస్ నాయకులు,మూడో వార్డు ఆఫీసర్ వెంకటనారాయణ,నాలుగో వార్డు ఆఫీసర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజురి పట్టాలు పంపిణి చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.






బయ్యారం,మేజర్ న్యూస్ సూర్య,జూన్ 4.ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను ఇవ్వడం జరుగుతుందని,ఇందిరమ్మ ఇల్లు కట్టుకొని హాయిగా ఉండండి అని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కోదండరామ ఫంక్షన్ హాలులో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పట్టాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను తీసుకొని ఇండ్ల నిర్మాణాలను సత్వరమే చేపట్టి,నాలుగు విడతలుగా బిల్లులు పొందవచ్చని తెలిపారు. లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. మండలంలోని 29 గ్రామ పంచాయతీ పరిధిలలో,గతంలో పైలట్ ప్రాజెక్టు కింద నామల పాడు గ్రామానికి 27 మందికి కలుపుకొని మొత్తం 400 మందికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాల లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైనదని ఇందిరమ్మ ఇళ్ళను ముందుండి నిర్మించుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి,తహశీల్దార్ నాగరాజు,మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శులు,ఇందిరమ్మ కాంట్రాక్టర్ నారాయణ రెడ్డి,ఇతర అధికారులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి సొంతింటి కల నెరవేరుతుంది

## ఉపాధి హామీలు సామాజిక తనిఖీలు





తరిగొప్పుల జూన్ 4 మేజర్ న్యూస్ సూర్య మండలంలోని అంకుషాపూర్ జాల్ బాయ్ తండా బోత్తల పర్రే గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నాలుగవ విడత సామాజిక తనిఖీలు గురువారం రోజున తనిఖీ బృందం సందర్శించి గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారుల అధ్యక్షతన సమావేశం నిర్వహించారు గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీలో జరిగిన ప్లాంటేషన్ పనులు రైతుల భూమిలో చేపట్టిన పనులు రోడ్డు పర్మిషన్ పశువుల కొట్టం వివిధ పనుల పైన ఆడిట్ నిర్వహించారు చిన్న చిన్న తప్పు జరిగాయని సంబంధిత అధికారులపై తనిఖీ అధికారులు వారిని ప్రశ్నించినట్లు సమాచారం ఈ కార్యక్రమంలో ఎంపీఓ మాలతి గ్రామ కార్యదర్శి మహేందర్ రాజేందర్ మాధవి టెక్నికల్ అసిస్టెంట్ మహేష్ రంజిత్ ఫీల్డ్ అసిస్టెంట్ రవి ప్రసాద్ ప్రజలు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు.

## కొత్త గూడ తహసిల్దార్, కె.రాజు



కొత్త గూడ,జూన్ 04(మేజర్ న్యూస్ సూర్య):భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కొత్త గూడ తహసిల్దార్ కె, రాజు తెలిపారు. బుధవారం మండలంలోని, సాదిరెడ్డిపల్లి, ఎద్దుల్లపల్లి,నీలంపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతుల నుండి భూ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెవిన్యూ సదస్సుల్లో భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని రైతులు తమ భూహక్కులకు సంబంధించిన పూర్తి ఆధారాలతో దరఖాస్తులు చేసుకుంటే భూభారతి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం భూ హక్కులు కల్పిస్తామని తెలిపారు. రైతులు, భూ యజమానులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.







### కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మాత్రమే పేదవాడి సొంతింటి కల నెరవేరుతుంది

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

ఆత్మకూరు జూన్ 4 మేజర్ న్యూస్ ఆత్మకూరు మండల కేంద్రంలోనూ మరియు పెంచికలపేట గ్రామంలోనూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు.ప్రభుత్వ నిబంధనల మేరకు సూచించిన విధంగా వివిధ దశలకు ఇంటి నిర్మాణం బిల్లులను చెల్లించడం జరుగుతుందని, ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రభుత్వ అధికారులు మండల తహసిల్దార్ జగన్ మోహన్ రెడ్డి ఎం శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కమలాపురం రమేష్ సీనియర్ నాయకులు ఎనక తల రవీందర్ ,మాజీ జెడ్పిటిసిలు కక్కర్ల రాధిక రాజు, అంబటి రాజస్వామి, మాజీ ఎంపీపీలు మార్క సుమలత రజనీకర్ మాజీ సర్పంచులు పర్వతగిరి రాజు
కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బయ్య రాజు కుమారస్వామి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు పరికిరాల వాసు, బరుపట్ల కిరీటి, రైతు కిసాన్ మిత్ర రేవూరి జయపాల్ రెడ్డి ,కోల రమేష్, మంత్రుర్తి రవీందర్, రేవూరి రణధీర్ రెడ్డి ,మాదిరెడ్డి ప్రతాప్ రెడ్డి మొదలగు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు

**హెల్త్ సబ్ సెంటర్ బిల్డింగ్ గురించి ఎమ్మెల్యేకు వినతి**

ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామపంచాయతీ పరిధిలో హెల్త్ సబ్ సెంటర్ భవనాన్ని మంజూరు చేయాలని కోరుతూ ఏ ఎన్ ఎంలు, ఆశ వర్కర్లు ఎమ్మెల్యే కు వినతి పత్రాన్ని అందజేశారు

## పోల్ టాక్స్ రద్దు కోసం ఎమ్మెల్యేకి వినతి పత్రాన్ని అందజేసిన కేబుల్ ఆపరేటర్లు



పాలకుర్తి జూన్ 04 మేజర్ న్యూస్ (సూర్య)కేబుల్ టీవీ ఆపరేటర్ల మీద విద్యుత్ శాఖ వారు వేధిస్తున్న పోల్ టాక్స్ బలవంతపు వసూలు రద్దు చేయుట గురించి పాలకుర్తి మండల కేంద్రంలో బుధవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి తెలంగాణ స్టేట్ మల్టీ సర్వీసెస్ కేబుల్ ఆపరేటర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పాల్వంచ కోటేశ్వర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ అధ్యక్షుడు మెరుగు సోమేశ్వర్, ప్రధాన కార్యదరి పి.శ్రీమన్నారాయణ, కోశాధికారి ఎం.డి రహమాన్, ఆర్గనైజింగ్ ఇంచార్జి చెరిపెల్లి అశోక్ లు కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినరని, విద్యుత్ శాఖ వారితో మాట్లాడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి తీసుకువెళ్లుతానని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కేబుల్ టీవీ ప్రారంభం నుండి గత 45 సంవత్సరాలుగా తమ సొంత పెట్టుబడితో ప్రారంభించి ఒక పెద్ద పరిశ్రమగా ఏర్పాటు చేసుకొని తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 50 వేల పైబడి కుటుంబాలు జీవిస్తున్నాయి వీరికి ఇది జీవనోపాధిగా మారింది ఇప్పటివరకు ఈ పరిశ్రమకు ప్రభుత్వాలు ఎలాంటి సహాయంపి అందించలేదు కేబుల్ ప్రసారాలను ఇంటింటికీ అందించుటకు కాను కరెంటు పోల్లకు వైర్లు కట్టినందుకు ప్రతి స్తంభానికి గ్రామపంచాయతీ పరిధిలో 15 రూపాయలు మునిసిపాలిటీ పరిధిలో 20 రూపాయలు ప్రతినెల కరెంటు బిల్లులో కలిపి బలవంతంగా వసూలు చేస్తున్నారు ఆయా గ్రామాలలో కేబుల్ ఆపరేటర్ల ఇట్టి బిల్లు వసూళ్లకు భరించలేక కేబుల్ నెట్వర్కులు మూసివేశారు ఫలితంగా కార్పొరేట్ కంపెనీలు డిటిహెచ్ లు సన్ డైరెక్ట్ లు ప్రజల మీద నెలసరి చార్జీలు భారం మోపుతున్నాయి ఫలితంగా వార్తా ప్రసారాలు వినోద కార్యక్రమాలలో ఎలాంటి ఆజామాసి ప్రభుత్వం చేతులలో లేకుండా పోతుంది మన తెలంగాణ సంస్కృతి కూడా కనుమరుగైపోతుంది అలాగే దీనిపైనే ఆధారపడి జీవిస్తున్న సుమారు 50 వేల కుటుంబాలు జీవనాధారం కోల్పోయి రోడ్డున పడే పరిస్థితిలో ఉన్నది కావున దయామయిలైన మీరు పోల్ టాక్స్ రద్దు చేయుటకు ప్రభుత్వాన్ని విన్నవించి మా కేబుల్ ఆపరేటర్లకు సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరారుఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఆపరేటర్లు పాల్గొన్నారు

## పునర్విభజన హామీల కోసం కేంద్రంపై పోరాడుదాం
## సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు
## నర్మెటలో ముగిసిన సీపీఐ జనగామ జిల్లా మహాసభలు







జనగామ టౌన్, జూన్ 04, మేజర్ న్యూస్ సూర్య,పునర్విభజన హామీల కోసం కేంద్రంపై పోరాడుతామని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం జనగామ జిల్లా సిపిఐ మహాసభల సందర్భంగా నర్మెట్టలో నిర్వహించిన ప్రతినిధుల సభను తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. తొలుత వినాయక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మహాసభల ప్రాంగణంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు పాతూరి సుగుణమ్మ ఎర్రజెండాను ఎగురవేశారు. అలాగే అమరవీరుల స్థూపం వద్ద సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి, రాష్ట్ర,జిల్లా నాయకులు అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం గుగులోతు సఖి,ఆది సాయన్న, మోతె శ్రీశైలం అధ్యక్షతన జరిగిన మహాసభలో తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ రావాలని స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఉత్తర, దక్షిణ భారతావనికి కూడలిగా ఉన్న కాజీపేటను రైల్వే డివిజన్ గా ప్రకటించి అభివృద్ధి చేయాలని అన్నారు. విభజన చట్టంలో పేర్కొన్న విధంగా బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని, జనగామ నుండి హైదరాబాద్ కు ఇండస్ట్రియల్ కారిడార్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉపాధి కల్పన కు ప్రభుత్వం కృషి చేయాలని, పరిశ్రమలు ఏర్పాటు చేసి ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి, జనగామ మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రజాసమస్యలపై సిపిఐ నిరంతరం ఉద్యమించిందని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ విద్య ను బలోపేతం చేసి ప్రైవేటు విద్యా సంస్థలలో ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ప్రజారోగ్యం పై దృష్టి నిలిపి ప్రైవేటు వైద్యం, ప్రైవేటు ఆసుపత్రుల దోపిడిని అరికట్టాలన్నారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకలాపాల కార్యదర్శి నివేదికను రాజారెడ్డి సమర్పించారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శులు ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్, చొప్పరి సోమయ్య, కావటి యాదగిరి, జువారి రమేష్,పాతూరి రమేష్, జీడి ఎల్లయ్య, బోనగిరి కుమారస్వామి,నీల కనకయ్య, చామకుర యాకుబ్, మోతె శ్రీశైలం, గుగులోతు సఖి,సముద్రాల రాజు తదితరులు పాల్గొన్నారు.

**ముగిసిన సీపీఐ జనగాం జిల్లా మహాసభలు**

రెండు రోజుల పాటు నర్మెట్టలో జరిగిన సిపిఐ జనగామ జిల్లా 4వ మహాసభలు బుధవారం ముగిసాయి. రెండవ రోజు నర్మెట్టలోని వినాయక ఫంక్షన్ హాల్ లో జరిగిన మహాసభలలో గుగులోతు సఖి,ఆది సాయన్న,మోతె శ్రీశైలం ప్రిసీడియం సభ్యులుగా వ్యవహరించగా జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి కార్యదర్శి నివేదిక ప్రవేశ పెట్టారు. దీనిపై సభలో ప్రతినిధులు చర్చలో పాల్గొన్నారు. అనంతరం జనగామ జిల్లా సమగ్రాభివృద్ధికై సభలో పలు తీర్మానాలు ఆమోదించారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు.







## రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలి.
## కొత్త గూడ వ్యవసాయ శాఖ అధికారి,జక్కుల ఉదయ్, తహసీల్దార్. కె.రాజు ఎస్ ఐ. పి. కుశ కుమార్

కొత్త గూడ, జూన్ 04 (మేజర్ న్యూస్ సూర్య) రైతులకు నకిలీ, నాసిరకం విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలుతప్పవనికొత్తగూడ మండల వ్యవసాయశాఖ అధికారి జక్కుల ఉదయ్ ,తహసిల్దార్, కె.రాజు ఎస్ ఐ పి కుశ కుమార్ లు హెచ్చరించారు.బుధవారం రోజున కొత్త గూడ మండల కేంద్రంలోని, శ్రీపుత్ర ట్రేడర్స్, లక్ష్మీ దుర్గ, మన గ్రోమోర్, ఫెర్టిలైజర్, విత్తన విక్రయ దుకాణాల్లో పోలీసులు, రెవిన్యూ, వ్యవసాయశాఖ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల్లో ఉన్న ఎరువులు విత్తనాల స్టాక్ లను అధికారులు పరిశీలించారు. పత్తి విత్తనాల నిల్వలు, విత్తన కంపెనీలు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. లూజ్, అనుమతి లేని విత్తనాలను విక్రయిస్తే కేసు లు నమోదు చేయడంతో పాటు లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు రైతులకు తప్పనిసరిగా కొనుగోలు రసీదు ఇవ్వాలని సూచించారు.బిజీ 3 విత్తనాలు, లూజ్ పత్తి విత్తనాలు విక్రయించొద్దని ఎవ్వరైనా అమ్మితే వారిపై కఠిన చర్యలు తప్పవని, రైతులకు న్యాయమైన విత్తనాలు ఎరువులు అందించాలని, ఎరువులు విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

# సమాజానికి దిక్సూచి జర్నలిజమే..!










## - కేయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ తిరునహరి శేషు....
## -విజయవంతమైన జర్నలిస్టుల శిక్షణా శిబిరం
## -వృత్తి నైపుణ్యంపై క్లాస్ బోధించిన కేయూ జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నర్సింహరాములు

వరంగల్, జూన్ 04, మేజర్ న్యూస్ సూర్య,సమాజానికి దిక్సూచి జర్నలిజమేనని జర్నలిజం వృత్తి ఎంతో బాధ్యతాయుతమైనదని కేయూ అసిస్టెంట్ ప్రొఫెసర్, రాజకీయ విశ్లేషకులు తిరునహరి శేషు అన్నారు. సీనియర్ జర్నలిస్టులు జక్కుల విజయ్ కుమార్, జన నిర్ణయం ఎడిటర్ దామెర రాజేందర్ కో-ఆర్డినేటర్లుగా నిర్వహించిన జర్నలిస్టుల శిక్షణా శిబిరం బుధవారం కాశీబుగ్గ స్కాలర్స్ పబ్లిక్ స్కూల్ జరిగింది. ఈ సందర్భంగా తిరునహరి శేషు హాజరై ప్రారంభోపన్యాసం చేశారు. పాలకులకు, ప్రజలకు వారధిగా పత్రికలు ఉండే క్రమంలో జర్నలిస్టులు బాధ్యతతో ముందుకు సాగాలని అన్నారు. సమాజంలో మరుగనపడ్డ సమస్యలను, వివిధ అంశాలను వెలికితీయడంలో జర్నలిస్టు తమదైన శైలిలో ముందుకు సాగడం అభినందనీయమన్నారు. సోషల్ మీడియా ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో నేటితరం జర్నలిస్టులు మరింత అప్రమత్తంగా ఉండటంతోపాటు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి శిక్షణా శిబిరాలు భవిష్యత్తులో కొనసాగించాలని అన్నారు. నిర్వాహకులను అభినందించారు.

**వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి....**

**కేయూ జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నర్సింహరాములు**

మారుతున్న కాలానికనుగుణంగా జర్నలిస్టులు వృత్తి నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని కేయూ జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నర్సింహరాములు అన్నారు. వార్తలు, స్టోరీలు, వార్తాసేకరణ, శీర్షికలు, లీడ్, సూపర్ లీడ్, వాక్యనిర్మాణం తదితర అంశాలపై ఈ క్లాసులో చర్చించారు. జర్నలిజం పరిణామ క్రమాన్ని వివరించారు. పత్రికా రంగంలో నాటికి నేటికి వచ్చిన మార్పులను, ఆ మార్పులకనుగుణంగా నేటితరం జర్నలిస్టులు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరాన్ని బోధించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, వివిధ మండలాలు, ప్రాంతాల నుంచి నుంచి వర్కింగ్ జర్నలిస్టులు హాజరై శిక్షణా శిబిరంలో పాల్గొన్నారు. స్కాలర్స్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ వెంకటరత్నం, పి. సురేందర్, కిరణ్, స్వామిదాస్, ఆర్. శ్రీనివాస్, శంకర్, కె. వెంకన్న ,రాజేందర్, రవి కుమార్, సాయి, సందీప్, వెంకటేశ్వర్లు, గణేష్, మధు, నరేష్, యాకూబ్, కె. రాజేందర్, పి. శ్రీనివాస్, సుమన్, రాణా ప్రతాప్, తరుణ్ తేజ్, మోహన్, కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకం..
# నెరవేరుతున్న పేదోడి సొంతింటి కల





## పదేళ్ల నిరీక్షణ అని భావోద్వేగాని గురైన పేదలు

## ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

దేవరుప్పుల జూన్ 04 మేజర్ న్యూస్ (సూర్య):పదేళ్ల నిరీక్షణ తర్వాత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పేదలకు పంచుతుంటే వారి నుండి అనూహ్య స్పందన వస్తుందని, పేదవారి సొంతింటి కల గతంలో కాంగ్రెస్ పార్టీతో సాధ్యమైందని మళ్ళీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేరుస్తున్నామని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం రోజున దేవరుప్పుల మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్స్ లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అంతకు ముందు కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయం నుండి తిరుమల గార్డెన్స్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో స్వయంగా స్కూటీ నడుపుకుంటూ ర్యాలీగా వచ్చారు. బ్దిదారులకు మంజూరు పత్రాలు ఇస్తున్న క్రమంలో వారు కొంత భావోద్వేగానికి లోనయ్యారు. పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలో ఒక్క ఇంటిని కూడా ఇవ్వలేదని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇల్లు మాత్రమే సాక్ష్యాలుగా నిలుస్తున్నాయని, మళ్ళీ పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. విడతల వారిగా అర్హులైన ప్రతి లబ్దిదారులకు పథకాలు అందజేస్తామని, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, సన్న బియ్యం, ఉచిత బస్ రవాణా సౌకర్యం లాంటి సంక్షేమ పథకాలు ప్రజాదరణ పొందాయని అన్నారు. ఇల్లు కేవలం నివాస స్థలం మాత్రమే కాదు, అది ఒక కుటుంబానికి భద్రత, గౌరవం, భవిష్యత్తు ప్రతి లబ్ధిదారుని జీవితంలో ఇది కొత్త ప్రారంభం అవుతుంది, అని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారు.

# పేదింటి ఆడబిడ్డల కుటుంబాలకు వరం కల్యాణలక్ష్మి షాదీముబారక్



## ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

దేవరుప్పుల జూన్ 04 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్ ప్రాంగణంలో బుధవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మండలానికి చెందిన వివిధ గ్రామాల 17 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద రూ.17,01,972 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి లబ్ధిదారులను స్వయంగా అభినందించి, వారితో చర్చించి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా పేద ప్రజలకు వివాహ సమయంలో ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తోంది. ఈ చెక్కులు లభించడంతో లబ్ధిదారుల జీవితాల్లో ఆర్థిక స్థిరత్వానికి ఇది సహకరిస్తుందని ఆశిస్తున్నాం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవరుప్పుల మండల అధ్యక్షులు, తహసిల్దార్, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### ఎంపీగా సంవత్సర కాలం పూర్తి చేసుకున్న బలరాం నాయక్..

### బలరాం నాయక్ ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు...



కేసముద్రం, జూన్ 4 : మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ ఎంపీ గా గెలిచి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం మానుకోటలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు ఎంపీ బలరాం నాయక్ ను కలిసి పుష్పగుచ్చాలు అందజేసి,శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,ఓబిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, సీనియర్ నాయకులు గుగులోత్ దస్రూ నాయక్, బండారు వెంకన్న, బండారు దయాకర్,రోడ్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి, మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు, బానోత్ చిన్న వెంకన్న, వేముల శ్రీనివాస్ రెడ్డి, కునుకుల రాంబాబు, గండి బబ్బి,మాలోత్ అరుణ్ ,భరత్, రషీద్ ఖాన్,సతీష్,అరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ ప్రమాదాలపై రైతులకు అవగాహన

### విద్యుత్ శాఖ-పొలం బాట కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ శాఖ ఏ ఈ రమేష్ బాబు,




పెద్దవంగర, జూన్ 4(సూర్య న్యూస్)విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఏఈ రమేష్ బాబు అన్నారు.బుధవారం మండలంలోని కాన్వాయిగూడెం గ్రామంలో విద్యుత్ శాఖ-పొలం బాట కార్యక్రమంలో భాగంగా రైతులకు విద్యుత్ ప్రమాదాలపై పలు సూచనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.గ్రామంలో ఎలాంటి విద్యుత్ సమస్యలైన లూప్ లైన్, స్తంభాలు విరిగిపోవడం, తెగిపడిన విద్యుత్ వైర్లు ఎక్కడైనా ఉంటే సంబంధిత లైన్మెన్ కు తెలియజేయాలని తద్వారా సమస్యను వెంటనే పరిష్కరించవచ్చని అన్నారు. అదేవిధంగా ఓవర్ లోడ్ తో ఉన్న ట్రాన్స్ఫార్మర్ల కెపాసిటీని పెంచి రైతుల సమక్షంలో ప్రారంభించడం జరిగింది. 1.25 కెవిఎ నుండి 63 కేవిఎ, మరియు 2.63 కేవిఎ నుండి 100 కేవిఎ వరకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ వెంకన్న, లైన్మెన్ రవికుమార్, విద్యుత్ అధికారులు చారి, పాషా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిజికల్ ఎడ్యుకేషన్ లో కొమ్ము రాజేందర్ కు డాక్టరేట్...



కేసముద్రం, జూన్ 4 :జేఎన్టీయు హైదరాబాద్ నందు ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో ఎఫెక్ట్ ఆఫ్ అక్యూట్ మారథాన్ రన్నింగ్ ఆన్ ద అప్పర్ రెస్పిరేటరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ స్టేటస్ అండ్ లంగ్ ఫంక్షన్ స్టేటస్ అమాంగ్ ది రిక్రియేషనల్ రన్నర్స్",అనే పరిశోధన గ్రంథాన్ని డాక్టర్ కె.వి రాజశేఖర్



సూపర్వైజర్ సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్,రిటైర్డ్ ప్రొఫెసర్ యార్లగడ్డ గోపికృష్ణ జెఎన్టీయు హైదరాబాద్ పర్యవేక్షణ లో ఎక్స్టర్నల్ ఎగ్జామినేర్ డాక్టర్ జి. వాసంతి సెంట్రల్ యూనివర్సిటీ పుదుచ్చేరి సమక్షంలో సమర్పించినందుకు జూన్ 3వ తేదీన జేఎన్టీయూ 13వ, స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, వైస్ చాన్స లర్ కిషన్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా డాక్టరేట్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కొమ్ము రాజేందర్ మాట్లాడుతూ..తన రీసెర్చ్ కు సహకరించిన గైడ్ డాక్టర్ రాజశేఖర్, కోగైడ్ డాక్టర్ యార్లగడ్డ గోపికృష్ణ,పాఠశాల ఉపాధ్యాయ బృందానికి, మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నాగయ్య పల్లె లో ఎస్సీల స్మశాన వాటికనూ వదలని భూ కబ్జాదారులు



### రెచ్చిపోయిన భూకబ్జాదారులు

### -ఎస్సీల స్మశానవాటిక కబ్జా చేసిన వైనం!

### -భూకబ్జాదారులను కఠినంగా శిక్షించాలి!

### -ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్!

### -జాతీయ రోడ్డుపై దళితుల ధర్నా!

### -రెండు కిలోమీటర్ల మేర స్థంబించిన ట్రాఫిక్!

### -న్యాయం చేస్తామన్న ఎస్సై హామీతో ధర్నా విరమణ!

ఆత్మకూరు జూన్ 04, మేజర్ న్యూస్ (సూర్య):ఆత్మకూరు మండలంలోని నాగయ్య పల్లెలో కొంతమంది అగ్రకుల రెడ్డి కులస్తులు భూకబ్జాదారులుగా అవుతారమెత్తి కబ్జాలు చేయుటకు రెచ్చిపోయారు.ఏకంగా ఎస్సీల స్మశాన వాటికనే కబ్జా చేశారు.సర్వే నెంబర్ 931లో దాదాపు రెండు ఎకరాల భూమిలో తమ తాత ల నుండి గ్రామంలోని మాదిగ కులస్తులు స్మశాన వాటికగా ఏర్పాటు చేసుకొని సమాధులు నిర్మించారు.ఈ భూమిపై కన్నేసిన గ్రామానికి చెందిన పోగుల మహేందర్ రెడ్డి,పోగుల బ్రహ్మయ్య,పోగుల కైలాసం,పోగుల సురేందర్ అను వ్యక్తులు మంగళవారం గుర్తుతెలియని రెండు జెసిబిలను తీసుకువచ్చి ,స్మశాన వాటికలోకి అక్రమంగా ప్రవేశించి ,సమాధులను తొలగించి , భూమిని సాఫ్ చేశారు.దీనిపై పోలీసు అధికారులకు,రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ ఆధ్వర్యంలో గ్రామస్తులు బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు.ఈ



ధర్నాతో సుమారు రెండు కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ స్తంభించింది.ఈ సందర్భంగా ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ మాట్లాడుతూ భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకొని ,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకాలను శాంతింపజేసి కబ్జాదాలపై చర్య తీసుకుంటామని హామీ ఇచ్చి ధర్నాను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ దళిత ప్రజాసంఘాల నాయకులు ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు బాగాజీ రజనీకాంత్,జినుక అశోక్,మాదాసి ప్రభాకర్, మాదాసి ఎర్ర సూరయ్య,మాదాసి కృష్ణ, మాదాసి సాంబయ్య,మాదాసి సుధాకర్,సంగి యాకయ్య,గిన్నారపు భాస్కర్, మాదాసిరాజు,మాదాసి మల్లయ్య,మాదాసి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.